# అలుపెరుగని అన్నదాత బండి సదానందం





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 1 జూన్ 2026 పేజీలు : 8



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'ప్రజా జ్యోతి' ప్రత్యేక కథనం

# సకల జనుల సమ్మెలో మెరిసిన నల్ల సూర్యులు..!

## అయినా గుర్తింపు లేక గుబులు పడుతున్న సింగరేణి ఉద్యమకారులు..!

తెలంగాణ కోసం గనులు మూగబోయాయి...
నల్ల బంగారం తవ్వే చేతులు ఉద్యమ జెండా పట్టాయి...
42 రోజుల సకల జనుల సమ్మెలో చరిత్ర సృష్టించిన సింగరేణి కార్మికులు నేడు గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారు...

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు తమదైన పాత్ర పోషించినప్పటికీ ఉద్యమానికి ఆర్థిక, సామాజిక, రాజకీయ ఒత్తిడిని సృష్టించిన శక్తిగా సింగరేణి కార్మికులు నిలిచారు. దేశానికి విద్యుత్ అందించే బొగ్గు ఉత్పత్తిని నిలిపివేసి తెలంగాణ ఆకాంక్షను దేశం మొత్తం వినిపించిన ఈ 'నల్ల సూర్యులు' రాష్ట్రం పర్వెడన 12 ఏళ్ల తరువాత కూడా అధికారిక గుర్తింపుకు నోచుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

2011 42 రోజుల సకల జనుల సమ్మె

సకల జనుల సమ్మెలో చరిత్ర సృష్టించిన నల్ల సూర్యులకు అధికాలో గుర్తింపు ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట చరిత్రలో ఎన్నో ఉద్యమాలు, ఎన్నో త్యాగాలు, ఎన్నో కన్నీటి గాథలు ఉన్నాయి. విద్యార్థులు ఆత్మబలిదానాలు చేశారు. ఉద్యోగులు విధులను బహిష్కరించారు. రైతులు రోడ్లపైకి వచ్చారు. మహిళలు ఇంటి గడప దాటి ఉద్యమాల్లో పాల్గొన్నారు. కళాకారులు తమ కళారూపాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో అత్యంత కీలకంగా నిలిచిన వర్గాల్లో సింగరేణి కార్మికులు ముందు వరుసలో ఉంటారు. నల్ల బంగారాన్ని వెలికితీసే బొగ్గు గని కార్మికులను ప్రేమగా "నల్ల సూర్యులు" అని పిలుస్తారు. చీకటి గనుల్లో పనిచేసే వారు తెలంగాణ ఉద్యమ సమయంలో వెలుగుల పోరాటంలో భాగస్వాములయ్యారు. గనుల లోతుల్లో నుంచి బయటకు వచ్చి తెలంగాణ జెండాను భుజాన వేసుకుని పోరాట బాట పట్టారు. తెలంగాణ వస్తేనే తమ భవిష్యత్తు, తమ పిల్లల భవిష్యత్తు మారుతుందని విశ్వసించి ఉద్యమానికి అండగా నిలిచారు.

# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

కార్మిక కుటుంబాలకు రక్షణ కవచంగా కోటి రూపాయల ప్రమాద బీమా

రాష్ట్ర ప్రభుత్వ చొరవతో అమలైన పథకం.. 45 కుటుంబాల్లో వెలుగులు



# అలుపెరుగని అన్నదాత బండి సదానందం

...ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ లేదు. ... కాకా వెంకటస్వామి ఆశయాలతో ప్రజాసేవ కొనసాగిస్తున్నాం"

...బండి సదానందం యాదవ్...రెండు నెలలుగా నిరంతర పెరుగన్నం పంపిణీ

..కాకా వెంకటస్వామి దంపతుల స్మారకార్థం సేవా యజ్ఞం.ఆకలి తీర్చడమే అసలైన పుణ్యం అంటున్న కాంగ్రెస్ నాయకుడు





**మందమర్రి, టౌన్ మే 31 ప్రజా జ్యోతి:** వేసవి ఎండలతో ప్రజలు అల్లాడుతున్న వేళ ఆకలి, దప్పికలను తీర్చేందుకు తనవంతు సామాజిక బాధ్యతగా ముందుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ సేవా కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంటోంది. కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి దంపతుల జ్ఞాపకార్థం చేపట్టిన పెరుగన్నం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా రెండు నెలలు పూర్తి చేసుకుని మూడో నెలలోకి అడుగుపెట్టింది.గత రెండు నెలలుగా ప్రతిరోజూ మందమర్రి పాత బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారి వద్ద పాదచారులు, ప్రయాణికులు, కార్మికులు, నిరుపేదలకు పెరుగన్నం పంపిణీ చేస్తూ బండి సదానందం మానవత్వాన్ని చాటుతున్నారు. మండే ఎండల్లో ప్రయాణించే వారికి చల్లని పెరుగన్నం అందిస్తూ వారి ఆకలి దప్పికలు తీర్చడం ద్వారా నిజమైన అన్నదాతగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణలు పాల్గొని బండి సదానందం సేవలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ప్రజాసేవకు వేదిక కావాలని, బండి సదానందం చేస్తున్న కార్యక్రమం అదే విషయాన్ని నిరూపిస్తోందన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.కాకా వెంకటస్వామి సింగరేణి కార్మికుల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు. అలాంటి మహానేత జ్ఞాపకార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆయన ఆశయాలను సజీవంగా ఉంచుతోందన్నారు. నేటి రాజకీయాల్లో సేవాభావం తగ్గిపోతున్న తరుణంలో బండి సదానందం వంటి నాయకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ పార్టీలకు, పదవులకు అతీతంగా మానవత్వంతో ముందుకు సాగుతూ నిరుపేదల ఆకలి తీర్చడమే తన లక్ష్యమని బండి సదానందం తెలిపారు. కాకా వెంకటస్వామి దంపతుల సేవాస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. వేసవి కాలం ముగిసే వరకు పెరుగన్నం పంపిణీని కొనసాగిస్తానని వెల్లడించారు.ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు నెలల పాటు ఎలాంటి విరామం లేకుండా కొనసాగిన ఈ సేవా యజ్ఞం ప్రస్తుతం మందమర్రి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ఆకలి తీర్చే చేతులు దేవుని చేతులతో సమానమని పెద్దలు చెబుతుంటారు. ఆ మాటలను నిజం చేస్తూ, ఎండల్లో అలసిన బాటసారులకు అన్నదానం చేస్తూ బండి సదానందం యాదవ్ నిజమైన ప్రజాసేవకుడిగా నిలుస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్మికులు పాదాచారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పదవుల్లో పద్మశాలీయులకు అన్యాయం

భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు



**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాల జిల్లా పరిధిలోని మండల, పట్టణ, మున్సిపల్ అధ్యక్ష పదవుల నియామకాల్లో పద్మశాలి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సంస్థ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు మంచిర్యాల జిల్లాలో 2023 అసెంబ్లీ ఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పద్మశాలి సామాజిక వర్గం విశేష కృషి చేసిందన్నారు. అయినప్పటికీ ఇటీవల ప్రకటించిన జిల్లా, మండల, పట్టణ స్థాయి పార్టీ కమిటీల్లో తమ సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు. 1978 నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పద్మశాలి నాయకులు విశేషంగా సేవలందించారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పనిచేసిన తాటిపాముల నాగయ్యతో పాటు పసుపునూరి రంగయ్య, జంజీరాల రాజం, మీసాల నర్సయ్య తదితరులు తమ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. అలాంటి నాయకుల సేవలను పార్టీ నాయకత్వం విస్మరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం స్పందించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి పదవుల్లో పద్మశాలీయులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పద్మశాలీయుల సత్తా ఏమిటో కాంగ్రెస్ పార్టీకి తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా "జై మార్కండేయ", "జై జై బీసీ", "పద్మశాలీయులారా ఏకం కండి", "సామాజిక న్యాయం కోసం -- రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడుదాం" అంటూ నినాదాలు చేశారు. సమావేశంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకులు వేముల అశోక్, చిప్ప రామస్వామి, జంజీరాల నారాయణ, అడిచర్ల రాజేశం, పరిసె శ్రీనివాస్, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు....

31వ రోజు దివాకరన్న పెరుగన్నం పంపిణీ



**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు నిర్వహిస్తున్న "దివాకరన్న పెరుగన్నం" పంపిణీ కార్యక్రమం 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలకు పెరుగన్నం అందజేసి, ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆకాంక్షించారు. సమాజ సేవలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెట్టెం స్వరూప-లక్ష్మణ్, అబ్దుల్ సత్తార్‌తో పాటు నాయకులు తోట తిరుపతి, గోగుల రవీందర్ రెడ్డి, ఒడ్నాల రవీందర్, జాడి భానుచందర్, పుప్పాల స్వర్ణకార్, బల్లికొండ రమేష్, మంతెన గట్టయ్య, నక్క తిరుపతి, రామగిరి శ్రీకాంత్, బక్క మనోహర్, కొమ్ము ప్రవీణ్, గొడుగు పవన్, సుర్లా రాము తదితరులు పాల్గొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కొనసాగుతున్న ఈ కార్యక్రమం విజయవంతంగా 31రోజులుగా కొనసాగుతుండటం విశేషం.

## బాసర ట్రిబుల్ ఐటీ కి కిష్టాపూర్ విద్యార్థుల ఎంపిక.







**జన్నారం,మే31(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు.లశెట్టి శ్వేత, కట్ల సాకేత,చెరుకు అక్షయ్ అనే ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీ లో ఆరేళ్లపాటు ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తారని తెలిపారు తెలిపారు.బాసర ట్రిబుల్ ఐటీ ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఎంఈఓ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, సర్పంచ్ వాసాల నరేష్ ,ఆదర్శ పాఠశాలల చైర్మన్ మంగ, ఉపాధ్యాయులు జాడి మురళి, దాముక కమలాకర్, బాణావత్ ప్రకాష్, గుండి నరహరి శర్మ, వావిలాల వాసు లతో పాటు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు

# రేపు (జూన్ 2) తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి (కార్మికుల ) ఉద్యమకారుల ఘోష పై "ప్రజా జ్యోతి" ప్రత్యేక కథనం.......!!!!**

**సకల జనుల సమ్మెలో మెరిసిన నల్ల సూర్యులు..!అయినా గుర్తింపు లేక గుబులు పడుతున్న సింగరేణి ఉద్యమకారులు..!**












**మంచిర్యాల, 31, మే (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట చరిత్రలో ఎన్నో ఉద్యమాలు, ఎన్నో త్యాగాలు, ఎన్నో కన్నీటి గాథలు ఉన్నాయి. విద్యార్థులు ఆత్మబలిదానాలు చేశారు. ఉద్యోగులు విధులను బహిష్కరించారు. రైతులు రోడ్లపైకి వచ్చారు. మహిళలు ఇంటి గడప దాటి ఉద్యమాల్లో పాల్గొన్నారు. కళాకారులు తమ కళారూపాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో అత్యంత కీలకంగా నిలిచిన వర్గాల్లో సింగరేణి కార్మికులు ముందు వరుసలో ఉంటారు. నల్ల బంగారాన్ని వెలికితీసే బొగ్గు గని కార్మికులను ప్రేమగా "నల్ల సూర్యులు" అని పిలుస్తారు. చీకటి గనుల్లో పనిచేసే వారు తెలంగాణ ఉద్యమ సమయంలో వెలుగుల పోరాటంలో భాగస్వాములయ్యారు. గనుల లోతుల్లో నుంచి బయటకు వచ్చి తెలంగాణ జెండాను భుజాన వేసుకుని పోరాట బాట పట్టారు. తెలంగాణ వస్తేనే తమ భవిష్యత్తు, తమ పిల్లల భవిష్యత్తు మారుతుందని విశ్వసించి ఉద్యమానికి అండగా నిలిచారు.

### సింగరేణి గర్జిస్తే దేశం వినింది......

తెలంగాణ ఉద్యమం ఎన్నో దశలు చూసింది. కానీ సింగరేణి కార్మికులు ఉద్యమంలోకి దిగిన తర్వాతే రాష్ట్ర ఉద్యమం మరింత ఉధృతమైందని ఉద్యమకారులు గుర్తు చేస్తున్నారు. వేలాది మంది కార్మికులు ఒకే లక్ష్యంతో ముందుకు రావడం ఉద్యమానికి అపూర్వ బలం చేకూర్చింది. సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడం అంటే కేవలం ఒక సంస్థ ఆగిపోవడం కాదు. విద్యుత్ ఉత్పత్తి నుంచి పరిశ్రమల వరకు అనేక రంగాలపై ప్రభావం పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం సింగరేణి కార్మికులు తమ పనిముట్లు పక్కన పెట్టి ఉద్యమ రంగంలోకి దిగడం దేశ దృష్టిని ఆకర్షించింది.

### రాజకీయ జేఏసీ, సింగరేణి జేఏసీ పిలుపులు ... కార్మికుల స్పందన...............

తెలంగాణ రాజకీయ జేఏసీ, సింగరేణి జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపుకు సింగరేణి కార్మికులు విశేషంగా స్పందించారు. ధర్నాలు, రాస్తారోకోలు, రైలు రోకోలు, బంద్‌లు, వంటా వార్పులు, మానవహారాలు, దీక్షలు, నిరసన ర్యాలీలు, చలో కార్యక్రమాలు... ఇలా ఏ కార్యక్రమం జరిగినా ముందువరుసలో నిలిచారు. ఆందోళనలు కేవలం కార్మికులకే పరిమితం కాలేదు. వారి కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములయ్యారు. భార్యలు, పిల్లలు, వృద్ధ తల్లిదండ్రులు సైతం తెలంగాణ కోసం జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమానికి సామాజిక బలం చేకూర్చారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన సకల జనుల సమ్మె. తెలంగాణ ఉద్యమ చరిత్రలో "సకల జనుల సమ్మె" అనే అధ్యాయం ప్రత్యేకంగా నిలిచిపోతుంది. 2011లో జరిగిన ఈ సమ్మె రాష్ట్ర సాధన పోరాటాన్ని కొత్త మలుపు తిప్పింది. సుమారు 42 రోజుల పాటు సింగరేణి కార్మికులు విధులను బహిష్కరించారు. దాదాపు 40 వేల మందికి పైగా కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దేశవ్యాప్తంగా తెలంగాణ అంశంపై చర్చ మొదలైంది.ఆ సమయంలో కార్మికులు ఒక విషయం మాత్రమే ఆలోచించారు. "ఉద్యోగం పోయినా పర్వాలేదు... తెలంగాణ రావాలి." ఈ నినాదంతో ముందుకు సాగిన కార్మికులు తమ వేతనాలను త్యాగం చేశారు. కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయినప్పటికీ ఉద్యమం నుంచి వెనక్కి తగ్గలేదు.

### ఉద్యమంలో జైలుకు పోకపోతే ఉద్యమకారులు కారా......?

ప్రస్తుతం ఉద్యమకారుల గుర్తింపు అంశంపై కొత్త చర్చ సాగుతోంది. జైలుకెళ్లిన వారినే ఉద్యమకారులుగా గుర్తించాలని కొందరు చేస్తున్న వాదన సింగరేణి కార్మికుల్లో అసంతృప్తి కలిగిస్తోంది. వారి ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. "42 రోజుల పాటు సమ్మె చేశాం. వేతనాలు కోల్పోయాం. కుటుంబాలతో కలిసి ఉద్యమించాం. ఉత్పత్తిని నిలిపివేశాం. ప్రతి పిలుపుకు స్పందించాం ఇవన్నీ ఉద్యమం కాదా?" జైలుకు వెళ్లడం మాత్రమే ఉద్యమానికి కొలమానం కాదని, ఉద్యమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు రావాలని ఉద్యమంలో పాల్గొన్న నల్ల సూర్యులు కోరుతున్నారు.క్యాడర్ లేకపోతే లీడర్ లేడన్నది అక్షర సత్యం .తెలంగాణ ఉద్యమ చరిత్రను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. నాయకత్వం ఎంత ముఖ్యమో, ప్రజల భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమైంది. జేఏసీలు పిలుపునిచ్చాయి. నాయకులు దిశానిర్దేశం చేశారు. కానీ వాటిని విజయవంతం చేసింది ప్రజలే. ఉద్యోగులే. కార్మికులే. సింగరేణి కార్మికులు లేకుండా సకల జనుల సమ్మె అంత ప్రభావవంతంగా జరిగేదా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గుర్తింపు కోసం ఎదురు చూస్తున్న వేలాది కుటుంబాలు చూస్తున్నారు .ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది కార్మికుల్లో చాలామంది ప్రస్తుతం పదవీ విరమణ పొందారు. కొందరు మరణించారు. వారి కుటుంబాలు ఇంకా జీవిస్తున్నాయి. తెలంగాణ కోసం పోరాడిన తమ తండ్రి, భర్త, కుటుంబ సభ్యుడికి కనీస గుర్తింపు కూడా దక్కలేదనే బాధ అనేక కుటుంబాల్లో కనిపిస్తోంది. ఉద్యమంలో పాల్గొన్న వారికి గుర్తింపు పత్రాలు, సన్మానాలు, ప్రత్యేక గౌరవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుతున్నారు.

### ఉద్యమకారుల కమిటీలు... అసలు చట్టబద్ధత ఎంత............?

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమకారుల కమిటీలు ఏర్పడి ప్రచారం చేసుకుంటున్నాయి. అయితే వాటికి చట్టబద్ధత ఎంత అనే ప్రశ్న తలెత్తుతోంది. అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ద్వారానే గుర్తింపు ప్రక్రియ జరగాలని పలువురు సూచిస్తున్నారు. లేకపోతే నిజమైన ఉద్యమకారులు వెనుకబడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న సింగరేణి కార్మికులైన ఉద్యమకారుల వివరాలకు సింగరేణి రికార్డులే సాక్ష్యం. ఉద్యమంలో పాల్గొన్న కార్మికులను గుర్తించడం అంత కష్టమైన పని కాదని విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్యమ సమయంలో ఉద్యోగంలో ఉన్న ప్రతి కార్మికుడి వివరాలు సింగరేణి యాజమాన్యం వద్ద ఉన్నాయి. హాజరు రికార్డులు, సమ్మె కాలం వివరాలు, కార్మిక సంఘాల సమాచారం, పత్రికా కథనాలు, ఫోటోలు, వీడియోలు అన్నీ అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని సేకరించి జిల్లా, ఏరియా, గని స్థాయిలో జాబితాలు రూపొందిస్తే నిజమైన ఉద్యమకారులను గుర్తించడం సాధ్యమేనని సూచిస్తున్నారు.

### రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై " నల్ల సూర్యుల" ఆశలు.............

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారుల అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని కార్మికులు కోరుతున్నారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరిని గుర్తించడం ప్రభుత్వ నైతిక బాధ్యత అని చెబుతున్నారు. ముఖ్యంగా సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి కార్మికులను గుర్తించి రాష్ట్ర స్థాయిలో సత్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. తాము గౌరవం కోసం కాదు... చరిత్ర కోసం అని నల్ల సూర్యులు కోరుతున్నారు .సింగరేణి కార్మికులు కోరుతున్నది కేవలం ప్రయోజనాలు కాదు. తాము తెలంగాణ కోసం చేసిన త్యాగాలను చరిత్ర గుర్తించాలని కోరుతున్నారు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం కొందరి వల్ల కాదు... లక్షలాది మంది పోరాట యోధుల వల్ల వచ్చింది. ఆ పోరాట యోధుల్లో నల్ల సూర్యులు కూడా ఉన్నారు. వారిని గుర్తించడం అంటే ఒక వర్గాన్ని గౌరవించడం కాదు... తెలంగాణ ఉద్యమ చరిత్రను గౌరవించడం. అందుకే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేళ ఒక ప్రశ్న మళ్లీ వినిపిస్తోంది... "సకల జనుల సమ్మెలో చరిత్ర సృష్టించిన నల్ల సూర్యులకు అధికారిక గుర్తింపు ఎప్పుడు?" ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపైనే ఉంది.

# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

## కార్మిక కుటుంబాలకు రక్షణ కవచంగా కోటి రూపాయల ప్రమాద బీమా

## రాష్ట్ర ప్రభుత్వ చొరవతో అమలైన పథకం.. 45 కుటుంబాల్లో వెలుగులు

**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో అమలు చేసిన ఉచిత ప్రమాద బీమా పథకం అనేక కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. దేశంలోనే తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు కోటి నుంచి రూ.1.25 కోట్ల వరకు ప్రమాద బీమా సదుపాయం కల్పించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. గత రెండేళ్లలో ఈ పథకం ద్వారా 45 మందికి పైగా సింగరేణి ఉద్యోగుల కుటుంబాలు లబ్ధి పొందగా, ఇప్పటికే సుమారు రూ.41 కోట్లకు పైగా బీమా సొమ్ము బాధిత కుటుంబాలకు అందింది. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అనేక కుటుంబాలకు ఈ పథకం నిజమైన ఆపద్బాంధవుడిగా నిలిచింది.



**రాజయ్య కుటుంబానికి పెద్ద కొడుకులా నిలిచిన బీమా....**

సింగరేణిలో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగంలో చేరిన నాగుల సంతోష్ కేవలం 18 నెలల సేవ అనంతరం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు నాగుల రాజయ్య దంపతులకు ఆయన ఒక్కరే ఆధారం. కుమారుడి మరణంతో తీవ్ర విషాదంలో మునిగిపోయిన కుటుంబానికి కోటి రూపాయల ప్రమాద బీమా పథకం అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించింది. ప్రస్తుతం ఆ కుటుంబం ఈ బీమా సొమ్ముతో కొంత స్థిరత్వాన్ని పొందగలిగింది.

**పుట్టిన నెల రోజుల బిడ్డకు భవిష్యత్ భరోసా.....**

పెంద్రి లత భర్త రంజిత్ కుమార్ కూడా సింగరేణి ఉద్యోగి. పుట్టిన నెల రోజుల కుమారుడిని చూసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు మరణించాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో భార్య, చిన్నారి కుమారుడు, తల్లి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అయితే రంజిత్ కుమార్ జీత ఖాతా ఉన్న బ్యాంకు ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా కుటుంబానికి అందింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఈ చెక్కును అందజేశారు. ఈ సాయం తమ కుమారుడి భవిష్యత్తుకు గొప్ప భరోసాగా నిలుస్తుందని లత భావోద్వేగంతో తెలిపారు. విదేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ మోడల్...రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల చొరవతో 2024లో ప్రారంభమైన ఈ పథకం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. సింగరేణిలో అమలైన ఈ నమూనాను అనుసరించి ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కూడా ఇలాంటి బీమా పథకాల అమలుకు ముందుకు వస్తున్నాయి. ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే ఈ బీమా. సాధారణంగా ప్రమాద బీమా పొందాలంటే ఉద్యోగులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో సింగరేణి ఉద్యోగులు ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే కోటి నుంచి రూ.1.25 కోట్ల వరకు ప్రమాద బీమా పొందుతున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా అందిస్తుండగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకులు రూ.1 కోటి ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నాయి.

**40 వేల మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం......**

సింగరేణిలో ప్రస్తుతం 40,275 మంది ఉద్యోగులు వివిధ బ్యాంకుల ద్వారా జీతాలు పొందుతున్నారు. ఈ ఉద్యోగులందరికీ ఉచిత ప్రమాద బీమా రక్షణ లభిస్తోంది. కార్మిక సంఘాలు, ఉద్యోగులు ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మక సంక్షేమ చర్యగా అభివర్ణిస్తున్నాయి. ఇప్పటికే




రూ.41 కోట్ల చెల్లింపులు జరిగాయి .గత రెండేళ్లలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా 32 మంది కుటుంబాలకు సుమారు రూ.28 కోట్ల బీమా సొమ్ము చెల్లించబడింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మరో 13 మంది కుటుంబాలకు సుమారు రూ.13 కోట్ల బీమా సొమ్ము అందింది. మొత్తం మీద రూ.41 కోట్లకు పైగా సాయం బాధిత కుటుంబాలకు చేరింది. ఈ స్కీం లో వికలాంగులకూ వర్తించే ప్రత్యేక సదుపాయం కలిపించారు .ప్రమాదాల్లో మరణించిన వారికి మాత్రమే కాకుండా, శాశ్వత లేదా పాక్షిక అంగవైకల్యం చెందిన ఉద్యోగులకు కూడా ఈ బీమా వర్తిస్తుంది. ఇటీవల శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన సత్యనారాయణ గని ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోగా, ఆయన కుటుంబానికి రూ.1 కోటి ప్రమాద బీమా అందజేయబడింది. అలాగే సహజ మరణానికీ రూ.10 నుంచి రూ.15 లక్షల బీమా. ప్రమాద బీమాతో పాటు సహజ మరణం సంభవించిన సందర్భాల్లో కూడా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకులు రూ.10 లక్షల సహజ మరణ బీమా అందిస్తుండగా, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.15 లక్షల వరకు బీమా సదుపాయాన్ని కల్పిస్తోంది. నామమాత్రపు ప్రీమియంతో రూ.50 లక్షల ఆరోగ్య బీమాను ఇస్తున్నారు .సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూ.50 లక్షల ఆరోగ్య బీమా పథకం కూడా అమలులోకి వచ్చింది. ఉద్యోగి, జీవిత భాగస్వామి, 25 ఏళ్లలోపు ఇద్దరు పిల్లలకు కలిపి ఏడాదికి రూ.8,906 ప్రీమియంతో ఈ బీమా వర్తిస్తుంది. 63 ఏళ్ల వయస్సు వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

**పొరుగు సేవల సిబ్బందికీ భరోసా.. విశ్రాంత ఉద్యోగులకు కూడా వర్తింపు...**

సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 30 వేల మంది పొరుగు సేవల సిబ్బందికి కూడా ప్రమాద బీమా సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.40 లక్షల ప్రమాద బీమా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.30 లక్షల ప్రమాద బీమా సదుపాయాలను అందిస్తున్నాయి. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులకు కూడా వర్తింపు. పదవీ విరమణ అనంతరం కూడా ఉద్యోగులకు భద్రత కల్పించేలా పలు బ్యాంకులు ముందుకు వచ్చాయి. తమ పింఛన్‌ను ఆయా బ్యాంకుల ద్వారా పొందుతున్న విశ్రాంత ఉద్యోగులకు రూ.30 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉచిత ప్రమాద బీమా వర్తించేలా చర్యలు తీసుకున్నారు. ఏది ఏమైనా సంక్షేమానికి నిదర్శనంగా సింగరేణి నిలిచింది .కార్మిక సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా, అనుకోని ప్రమాదాల సమయంలో భవిష్యత్తుకు భరోసా కల్పించే ఈ పథకం సింగరేణి చరిత్రలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా నిలిచిందని కార్మికులు, కార్మిక సంఘాలు హర్షం వెలిబుచ్చారు ."కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల రక్షణ కవచం.. సింగరేణి సంక్షేమంలో కొత్త చరిత్ర"

## నస్పూర్ స్వర్ణకార సంఘం ఎన్నికల్లో బోనాల మనోహర్ చారి ఘన విజయం

**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూర్ స్వర్ణకార సంఘం ఎన్నికలు--2026 సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన బోనాల మనోహర్ చారి ఘన విజయం సాధించారు. సంఘ కార్యదర్శిగా మునిగంటి రవీంద్ర చారి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 44 ఓటర్లు ఉండగా, 31 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి పోటీ చేసిన బోనాల మనోహర్ చారికి 30 ఓట్లు లభించగా, ఆయన ప్రత్యర్థికి కేవలం ఒక్క ఓటు మాత్రమే రావడంతో 30 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి సంఘ సభ్యుల విశ్వాసాన్ని చూరగొన్నారు. విజయం అనంతరం స్వర్ణకార సంఘం నాయకులు, సభ్యులు నూతన అధ్యక్షుడు మనోహర్ చారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బోనాల మనోహర్ చారి, కార్యదర్శి మునిగంటి రవీంద్ర చారిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మనోహర్ చారి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సంక్షేమం, సంఘ ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సభ్యుని సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. నస్పూర్ స్వర్ణకార సంఘాన్ని జిల్లాలో ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.



## ఉత్తమ ఉద్యోగుల ఎంపికపై అభినందనలు వెల్లువ

**జైపూర్, మే 31: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) నుండి ఇద్దరు ఉద్యోగులు ఉత్తమ అధికారిగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఉత్తమ అధికారిగా ఎస్‌ఈ (ఎలక్ట్రికల్) కే. ప్రసాద్ ఎంపిక కాగా ఆయనను కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే కేంద్ర స్థాయి వేడుకల్లో సింగరేణి సీఎండీ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి ఐఏఎస్ డైరెక్టర్ల చేతుల మీదుగా సన్మానించనున్నారు అని తెలిపారు. అదే విధంగా ఎస్టిపిపిలోని పర్చేజ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చెమ్మకారి రాజును ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టిపిపిలో నిర్వహించే వేడుకల్లో ఈడి సిహెచ్. చిరంజీవి, జీఎం ఎం. నరసింహారావు, జీఎం(పీసీఎస్ ఓ అండ్ ఎం)మదన్మోహన్ చేతుల మీదుగా ఆయనను ఘనంగా సన్మానించబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జీఎం ఎం. నరసింహారావు, జీఎం మదన్మోహన్ ఉత్తమ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్లాంట్ అభివృద్ధికి విశేష కృషి చేసినందుకు వారిని అభినందించారు. ఎస్టిపిపి అధికారులు ఉద్యోగులు కూడా ఎంపికైన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.






## జూన్‌లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి కృషి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** సింగరేణిలో మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి జూన్ నెలలో యాజమాన్యంతో నిర్వహించనున్న స్ట్రక్చర్ సమావేశాల్లో వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని న్యాయం జరిగేలా ఏఐటియుసి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని సీసీసీ నరసయ్య భవన్‌లో నిర్వహించిన శ్రీరాంపూర్ డివిజన్ మైనింగ్ స్టాఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 2016--17 బ్యాచ్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్ ఉద్యోగుల ప్రమోషన్ల అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సంస్థ వ్యాప్తంగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తూ వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఆ అభిప్రాయాల ఆధారంగా జూన్‌లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యంతో చర్చించి సమస్యల పరిష్కారానికి ఒప్పందం కుదుర్చుకునే దిశగా చర్యలు చేపడతామన్నారు. గత పదేళ్లుగా మైనింగ్ స్టాఫ్‌కు తగిన ప్రమోషన్లు లేకపోవడంతో అనేక మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ప్రమోషన్ల విధానం, క్రమశిక్షణ చర్యల కారణంగా నిలిచిపోయిన ఇంక్రిమెంట్లు, పెరుగుతున్న పని భారం, సేవా నిబంధనలకు సంబంధించిన సమస్యలు వంటి కీలక అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు ఏఐటియుసి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మైనింగ్ స్టాఫ్ సంక్షేమం, ఉద్యోగ భద్రత, కెరీర్ పురోగతికి సంబంధించిన అంశాలపై యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అన్ని స్థాయిల్లో చర్చలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, మైనింగ్ స్టాఫ్ వైస్ ప్రెసిడెంట్ అద్దు శ్రీనివాస్, జీఎం చర్చల ప్రతినిధి గొర్రె నర్సయ్య, ఫిట్ సెక్రటరీలు గునిగంటి నరసింగరావు, ఆకుల లక్ష్మణ్, మీడియా ప్రతినిధి రాజ్‌కుమార్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, శివ, చంద్రమౌళి, దీక్షిత్‌తో పాటు వివిధ గనుల నుంచి వచ్చిన మైనింగ్ స్టాఫ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష





**భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలి: భద్రతా అధికారులు**

**ఆసిఫాబాద్ మే 31** ప్రజా జ్యోతి జూన్ 1న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి భద్రతా అధికారులు శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రావు సమీక్షించారు. కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితికా పంత్, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా పాల్గొన్నారు. కెరమెరి మండలం కొలామ్, కొరారిలో హెలిప్యాడ్ వద్ద అగ్నిమాపక వాహనాలు, కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద సభ స్థలంలో 2 ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, అంబులెన్సులు, నిపుణులైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ హరిత తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు హాజరయ్యారు.

## శ్రీరాంపూర్ ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి సంస్థలో ఏరియా స్థాయి, కంపెనీ స్థాయిలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగు లను సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ప్రతిష్టాత్మక ఉత్తమ ఉద్యోగి పురస్కారాలకు ఎంపికయ్యారని డీజీఎం(పర్సనల్) ఎస్. . అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు . ఏరియా శ్రీరాంపూర్ ఏరియా స్థాయి బెస్ట్ ఎంప్లాయ్‌గా ఆర్కే--7 భూగర్భ గనిలో సీనియర్ అండర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. శశాంక్ ఎంపికయ్యారు. అలాగే కంపెనీ స్థాయిలో బెస్ట్ ఎంప్లాయ్‌గా ఎస్ఆర్పీ--3 గనిలో హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న బోగె మోహన్ దాస్ ఎంపిక కావడం విశేషం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా జూన్ 2న శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఎం. శశాంక్‌ను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సత్కరించనున్నారు. అదేవిధంగా కంపెనీ స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన బోగె మోహన్ దాస్‌కు కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సింగరేణి సీఎండీ చేతుల మీదుగా ఘన సత్కారం జరగనుందని సింగరేణి అభివృద్ధికి వారు అందించిన విశిష్ట సేవలకు ఈ గుర్తింపు దక్కడం గర్వకారణ మన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఈ ఇద్దరు ఉద్యోగుల కు ఆయా గనుల అధికారులు, ఏరియా అధికారులు, సహోద్యోగులు అభినందనలు తెలియజేస్తూ వారి సేవలను ప్రశంసించారు.

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ.



**తాండూర్ మే 31** ప్రజాజ్యోతి బెల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టినరోజు సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని ఐబి లో బిఆర్ఎస్ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దత్తుమూర్తి, నాయకులు దత్తాత్రేయరావు, గట్టు సంతోష్ కుమార్, పూసాల ప్రణయ్ కుమార్, దాగం నారాయణ, ఎలుక రామచందర్, బోనగిరి చంద్రశేఖర్, మొగిలి శంకర్, బోద సతీష్, జాడి పోచం, అద్వాల సత్యనారాయణ, అబుసాదు, చింటూ, క్రాంతి కుమార్, బాబు ఖాన్, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ట్రాలీ ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక..



**తాండూరు మే 31** ప్రజ్యోతి తాండూరు మండలంలోని ఐబి లో ఆదివారం రోజున మండల ట్రాలీ ఆటో యూనియన్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షులుగా పెద్దబోయిన చిలుకయ్య, ఉపాధ్యక్షులుగా బండారి అంజయ్య, క్యాషియర్ గా అతిక్ పాషా, సలహాదారులుగా రాము, రాజులను ఎన్నుకున్నారు.

## తెలీకుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ఉప సర్పంచ్‌గా గెలిచిన లహుకుమార్‌కు జిల్లా నేతల అభినందనలు**



**ఆసిఫాబాద్ మే 31** ప్రజా జ్యోతి ఖమన గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన లోబడే లహుకుమార్‌ను శుక్రవారం వాంకిడిలోని గాండ్ల తెలికుల సంఘం భవనంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు జిల్లా అధ్యక్షుడు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, అన్ని గ్రామాల పటేల్స్, గ్రామ అధ్యక్షులు కలిసి లహుకుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లహు కుమార్ గెలుపు సమాజానికి గర్వకారణమని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.నూతన ఉప సర్పంచ్ లహు కుమార్ స్పందిస్తూ, తనను గెలిపించిన ఖమన గ్రామ ప్రజలకు, సన్మానం చేసిన సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావం రోజున సొంతింటి కల, బకాయిల చెల్లింపుపై ప్రకటన చేయాలి

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్




**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్మికులకు సొంతింటి కల సాకారం, పెండింగ్ బకాయిల చెల్లింపులపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి తీపి కబురు అందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ ఆదివారం డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరాంపూర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ లాభాల నుంచి భారీగా డివిడెండ్ పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గత నెలలో సమస్యలు పరిష్కారం కాకపోతే అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి పోరాటం చేస్తామని ప్రకటించిన ఏఐటీయూసీ నాయకులు, యాజమాన్యం నుంచి చర్చలకు పిలుపు రాగానే తమ వైఖరిని మార్చుకున్నారని విమర్శించారు. కార్మికులను సమ్మె పేరుతో పదేపదే మభ్యపెట్టకుండా, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. గత నెలలో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో ఎలాంటి స్పష్టమైన హామీ లభించకపోయినా సమ్మెను ఎందుకు వాయిదా వేశారో, ఇప్పుడు మళ్లీ సమ్మె పేరుతో కార్మికులను ఎందుకు ఆందోళనకు గురిచేస్తున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, సొంతింటి కల, పెర్క్‌పై ఆదాయపు పన్ను మాఫీ, మెడికల్ ఫిట్‌గా గుర్తించిన డిపెండెంట్లకు నియామక పత్రాలు, మెడికల్ బోర్డు అమలుపై స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన ఐఎన్‌టీయూసీ నాయకులు, అదే అంశాలపై సంస్థ చైర్మన్‌కు మళ్లీ వినతిపత్రం ఎందుకు సమర్పించారో వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. వేసవికాలం ముగింపు దశకు చేరుకున్న సమయంలో పనివేళల మార్పుపై గుర్తింపు పొందిన ప్రాథమిక సంఘం నాయకులు మాట్లాడడం ఆశ్చర్యకరమని ఆయన వ్యాఖ్యానించారు. కార్మికుల ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో పనిచేయాల్సిన నాయకులు రాజకీయ ప్రకటనలకు పరిమితం కాకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, తోడే సుధాకర్, మిడివెల్లి శ్రీనివాస్, శ్రీపతి బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారమే చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని ఒతుకులపల్లి, ఆస్నాద్, సోమనపల్లి గ్రామాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అలాగే చెన్నూర్ మండల కేంద్రంలోని గోదామును మండల తహసిల్దార్ మల్లికార్జున్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల పనితీరు, ధాన్యం నిల్వ, రవాణా ఏర్పాట్లపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిధంగా గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన



ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించి భద్రపరచాలని, నిల్వ మరియు రవాణా ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ధాన్యం సేకరణ లక్ష్యాలను పూర్తి చేసేలా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి ముందే ఎచ్ బిఎ2 పరీక్షలతోనే సికిల్ సెల్ ఎనీమియా నివారణ సాధ్యం

### కాసర్ల శ్రీనివాస్ ,తలసీమియా అండ్ సికిల్ సెల్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** వంశపారంపర్యంగా వచ్చే ప్రమాదకరమైన సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనత) వ్యాధిని సమాజం నుంచి పూర్తిగా అరికట్టాలంటే వివాహానికి ముందే యువతీ యువకులు తప్పనిసరిగా ఎచ్ బిఎ2 (హీమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరేసిస్) పరీక్షలు చేయించుకోవాలని తలసీమియా అండ్ సికిల్ సెల్ వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జూన్ 19న నిర్వహించే అంతర్జాతీయ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఆదివారం మాట్లాడుతూ, తెలంగాణలోని గిరిజన ప్రాంతాలు, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి అధికంగా ఉన్నందున ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యాధి తీవ్రతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి జూన్ 19ను అంతర్జాతీయ సికిల్ సెల్ అవగాహన దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. సికిల్ సెల్ వ్యాధి కారణంగా ఎర్ర రక్తకణాలు కొడవలి ఆకారంలోకి మారి శరీర భాగాలకు తగినంత ఆక్సిజన్ అందక బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఈ వ్యాధి భవిష్యత్ తరాలకు సంక్రమించకుండా ఉండాలంటే వివాహానికి ముందు యువతీ యువకులు ఎచ్ బిఎ2 పరీక్ష చేయించుకోవడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. రెడ్ క్రాస్‌లో అతి తక్కువ ధరకే పరీక్ష అని, ప్రైవేట్ ల్యాబ్‌లు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎచ్ బిఎ2 పరీక్ష కోసం సుమారు రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారని, అయితే మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో కేవలం రూ. 500కే ఈ పరీక్ష అందుబాటులో ఉందని తెలిపారు. నిరుపేదలు, గిరిజన ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తెలంగాణలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఎచ్ బిఎ2 పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కళాశాల విద్యార్థులకు ప్రత్యేక పరీక్షా శిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు చేయించాలని కోరారు. ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు .సికిల్ సెల్ మరియు తలసీమియా వ్యాధులను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్న కాసర్ల శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మండల, గ్రామ స్థాయిల వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా జిల్లావ్యాప్తంగా హోర్డింగులు, ఫ్లెక్సీలు, గోడపత్రికలు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, జిల్లా కలెక్టర్లు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు, వైద్య నిపుణులతో ప్రత్యేక ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎచ్ బిఎ2 పరీక్షలను ఉచితంగా లేదా అతి తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేస్తేనే సికిల్ సెల్ మరియు తలసీమియా రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కాసర్ల శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన విశ్వప్రసాద్ రావు

**ఆహార ఏర్పాట్లపై సమీక్ష, కార్యకర్తలకు సూచనలు**



**ఆసిఫాబాద్ మే 31 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డులో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆహార వసతులను కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.సభా స్థలంలో కలియతిరిగిన విశ్వప్రసాద్ రావు భోజనం, తాగునీటి ఏర్పాట్లపై ఆరా తీశారు. వేసవి దృష్ట్యా వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నీడ, మంచినీటి సదుపాయం పకడ్బందీగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నేటి నుండి 30 పోలీస్ యాక్ట్ అమలు

**ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**

**జూన్ 30 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు వర్తిస్తాయి**

**ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 30 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు నేటి నుండి జూన్ 30,2026 వరకు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఉత్తర్వుల ప్రకారం జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు ధర్నాలు జరుపరాదు. నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

# ఓటు హక్కుపై కుట్రలను తిప్పికొట్టాలి

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**జైపూర్ మే 31: ప్రజా జ్యోతి** దేశంలో ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా ఎదుర్కోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపునిచ్చారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ-2 సమావేశంలో పాల్గొన్న ఆయన పార్టీ సంస్థాగత బలోపేతం ఓటరు జాబితాల పరిశీలన బూత్ స్థాయి కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటూ కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలకు బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఏ పార్టీకి మద్దతు ఎక్కువగా ఉన్న బూత్‌లను గుర్తించి అక్కడి ఓటర్లను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా “ఓటు చోరీ” అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని, ఇప్పుడు అదే విషయాన్ని ప్రజలు ప్రత్యక్షంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రతి బీఎల్ఏ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.నీట్ పరీక్షల నిర్వహణలో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.తెలంగాణ రాజకీయాలపై స్పందిస్తూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. యువతను రెచ్చగొట్టి కేసుల్లో ఇరికించే రాజకీయాల కంటే వారి భవిష్యత్తు, చదువు, ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చే రాజకీయాలు అవసరమన్నారు.సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు బూత్ కమిటీల ఏర్పాటు ప్రజా సమస్యలపై స్పందన రాబోయే రాజకీయ కార్యాచరణపై చర్చించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా మొత్తం నాకబంది, లాడ్జిల తనిఖీలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 30 ,(ప్రజాజ్యోతి)** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నియమాల అమలు,ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించే లక్ష్యంతో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు నిన్న రాత్రి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా జిల్లాలోని లాడ్జీలు, దాబాలు, ప్రధాన కూడళ్లు, రహదారులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల పరిసర ప్రాంతాలు మరియు ఇతర కీలక ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి పరిశీలించారు. లాడ్జీలు,దాబాల నిర్వాహకులకు తమ వద్దకు వచ్చే వ్యక్తుల పూర్తి వివరాలు నమోదు చేయాలని, సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేసేలా చూడాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఎటువంటి సంఘ వ్యతిరేక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం కల్పించరాదని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో నాకాబంది నిర్వహించి వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ వివరాలు తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్లు లేకుండా నడిపే వాహనాలు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రజల భద్రతకు విఘాతం కలిగించే నేరగాళ్లు, సంఘ వ్యతిరేక శక్తులు, అనుమానాస్పద కదలికలను అరికట్టేందుకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నాకాబందీలు నిరంతరంగా కొనసాగుతాయని,శాంతియుత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల సూచించారు.ఈ విస్తృత తనిఖీల్లో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# గోమాతను పూజించడం మన విధి మహంకాళి గోశాల అన్నదాన కార్యక్రమంలో

**మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక**



**ఖానాపూర్ మే 31( ప్రజా జ్యోతి )** హైందవ సాంప్రదాయంలో గోమాతను పూజించడం విధిగా అలవర్చుకోవాలని ఖానాపూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక అన్నారు ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ మహంకాళి గోశాలలో ప్రతి పౌర్ణమి నా జరిగే మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్లు దంపతులుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్ బొప్పారపు సత్యవతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారం శ్రీనివాస్ నాయకులు ప్రకాష్ గౌడ్ జోగు రాజేశ్వర్,బొప్పారపు రాజ్ కుమార్, పిసరచందు,కరిపె శ్రీనివాస్, గంగాధర్ మడిగేలా శ్రీ మహంకాళి గోశాల నిర్వాహకురాలు తదితరులు పాల్గొన్నారు

# మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ యువ నాయకుడు ఎలిగేటి వంశీ కృష్ణ నేత



**మామడ జూన్ 01 ( ప్రజా జ్యోతి)**దేశ క్రీడాకారులు రికార్డులు సృష్టిస్తున్నారు.. 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు! క్రీడా విజయాలతో పాటు, తీవ్రమైన వడగాలుల పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రధాని మోదీ మార్గదర్శకాలను కూడా పంచుకున్నారు. తీవ్రమైన ఉష్ణోగ్రతల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తమను తాము రక్షించుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన దేశ ప్రజలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 134వ ఎపిసోడ్ ద్వారా దేశ విదేశాల్లోని పౌరులను ఉద్దేశించి ప్రసంగించారు. 2014లో ప్రారంభమైనప్పటి నుండి 'మన్ కీ బాత్' ప్రభుత్వ అత్యంత ప్రముఖ ప్రజా సంబంధాల కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి కథలను పంచుకోవడం, సామాజిక సమస్యలపై చర్చించడం, దేశంలోని వివిధ ప్రాంతాల విజయాలను తెలియజేయడం ద్వారా పౌరులతో క్రమం తప్పకుండా సంభాషిస్తారు. ఇన్నేళ్లుగా ఈ కార్యక్రమం విద్య, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం, ఆరోగ్యం, క్షేత్రస్థాయి ఉద్యమాలతో సహా అనేక రకాల అంశాలను కవర్ చేసింది.భారతదేశ క్రీడా ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రధాని మోదీ అన్నారు. వారి కృషి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, తర్వాతి తరం క్రీడాకారులకు స్ఫూర్తినిస్తోందని ఆయన పేర్కొన్నారు.యువ నాయకుడి చర్య మన్ కి బాత్ కార్యక్రమం మే 31 వ తేదీన ఉంటుందని అన్ని సోషల్ మీడియా మాధ్యమాల్లో ముందుగానే ప్రజలకు తెలియసి,దేశ స్థితిగతులు ప్రధాని నరేంద్ర మోడీ గారు మాట్లాడే విషయాలపైన మనం మన్ కి బాత్ వినవచని ఇట్టి కార్యక్రమం మన చరవణిలో , టెలివిజన్ లో వీక్షించవచ్చని ప్రజలందరికీ తెలియజేస్తూ ఆదివారం జరిగిన మన్ కి బాత్ కార్యక్రమన్నీ గ్రామ సీనియర్ యువ బీజేపీ నాయకుడు ఎలిగేటి వంశీ కృష్ణ నేత మోదీ లైవ్ మన్ కి బాత్ కార్యక్రమన్నీ వీక్షించారు.అలాగే అందరూ కూడా ఈ కార్యక్రమంలో తప్పక చూడాలని మోదీ ద్వారా ఈ కార్యక్రమంలో ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోగలుగుతామని తెలియజేశాడు

# జొన్న రైతులపై లారీ డ్రైవర్ల అదనపు వసూళ్ల దందా

**-ఎమ్మెల్యేను ఆశ్రయించిన జొన్న రైతులు**



**నేరడిగొండ మే 31 (ప్రజాజ్యోతి):**రైతులను ఇబ్బందులకు గురిచేసే అధికారుల తీరును ఎంతమాత్రం సహించేది లేదని బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అనిల్ జాదవ్ హెచ్చరించారు. ఆదివారం నెరడిగొండ మండలానికి చెందిన జొన్న రైతులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై "సారు.. మమ్మల్ని మీరే కాపాడాలి" అంటూ విన్నవించారు.కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరతను ఆసరాగా చేసుకుని, కొందరు లారీ డ్రైవర్లు తమ నుంచి అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెంటనే స్పందించారు. అక్కడికక్కడే జిల్లా కలెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు. జొన్నల రవాణాకు ఎలాంటి లారీల కొరత లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే రైతులను డబ్బుల కోసం వేధిస్తున్న లారీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అన్నదాతలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు అధైర్యపడొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## మాక్ పార్లమెంట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులు





**దిలావర్ పూర్ , మే 31 ,( ప్రజాజ్యోతి ).** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ లో మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుంది భారత పార్లమెంటు లేదా శాసనసభల (లోక్‌సభ) పనితీరును ప్రత్యక్షంగా అనుకరించి, విద్యార్థులకు లేదా యువతకు అవగాహన కల్పించే ఒక విద్యా కార్యక్రమం. దీనిని 'ఆదర్శ పార్లమెంట్' లేదా 'నమూనా పార్లమెంట్' అని కూడా పిలుస్తారు. ప్రజాస్వామ్య ప్రక్రియలు, చట్టాల తయారీ విధానంపై యువతకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం లో నామాయి మహిత కేంద్ర మంత్రి గా కుంట వర్షిత ఎం పీగా తమ పాత్రల్లో అద్భుతంగా రాణించారు. ప్రజా సమస్యలపై ఎం పి సంధించిన ప్రశ్నల కు మంత్రి స్థాయి లో వున్న నామాయి మహిత దీటుగా సమాధా నాలిచ్చారు. వీరి ప్రతిభ ఆత్మ విశ్వాసానికి ముగ్ధులైన జిల్లా ఉన్న తధికారులు విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిర్నంది సర్పంచ్ నవీన్ యాదవ్

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలి వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**



**ఖానాపూర్ మే 31 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్రంలోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో ఖానాపూర్ మండలం బిర్నంది సర్పంచ్ నవీన్ యాదవ్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో ఆదివారం చేరారు అధికార పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు సర్పంచు తెలిపారు అనంతరంకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పతకాలను ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్, మండల పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్ పాతెల్లాపూర్ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజనాయక్ తుమ్ చరణ్ మణికిరణ్ కడెం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతకు పెద్దపీట



**మంచిర్యాల ప్రతినిధి మే31(ప్రజాజ్యోతి)** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు,నిల్వ,రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.ఆదివారం చెన్నూర్ మండలంలోని ఒతుకులపల్లి, ఆస్నాద్,సోమనపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు చెన్నూర్ మండల కేంద్రంలోని గోదామును తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం మద్దతు ధరతో రైతుల నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని,కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీరు,నీడ వంటి మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు,టార్పాలిన్ కవర్లు,తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని గోదాముల్లో సక్రమంగా నిల్వ చేయాలని నిల్వతో పాటుగా రవాణా సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో చెన్నూర్ మండల తహసీల్దార్ మల్లికార్జున్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన పెద్ద పల్లి ఎంపీ, ఎమ్మెల్యే





**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ పార్టీ బీ ఎల్ ఏ-2 సమావేశానికి ఆదివారం ఆదిలాబాద్ పట్టణానికి విచ్చేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కంది శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. వారిని శాలు వాలతో సత్కరించారు. అనంతరం తన కార్యాలయం అంతా తిప్పి చూపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్, ఆదిలాబాద్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అల్లూరి అశోక్ రెడ్డి, ఆత్మ క మిటీ చైర్మన్ గిమ్మసంతోష్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజీద్ ఖాన్, అడ్డి రెడ్డి, గోక గణేష్ రెడ్డి,లోక ప్రవీణ్ రెడ్డి, కొండ గంగాధర్, శాంతన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ సంఘ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీ





**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి)** మాల సంక్షేమ సంఘానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదిలాబాద్ బీఎల్ఏ-2 స మావేశానికి వచ్చిన ఆయన స్థానికంగా ఉన్న మాల సంక్షేమ సంఘ కార్యాలయాన్ని పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. సంఘ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఎస్సీ వర్గీకరణలో మాలల కు న్యాయం చేయాలని సంఘ నాయకులు ఆయనకు వినతి పత్రాన్ని అందించారు. మాలల హక్కుల సాధన కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. సంఘ అభివృద్ధికి కార్యవర్గం కలిసి పనిచే యాలని సూచించారు. అనంతరం పట్టణంలోని మాజీ మంత్రి సీఆర్ఆర్ నివాసాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో కలిసి సందర్శించి సీఆర్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆదిలాబాద్ ప్రజల కోసం పార్టీ కోసం సీఆర్ఆర్ చేసిన సేవలను స్మరించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ,బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆదిలాబాద్ ,జైనథ్ మార్కెట్ క మిటీ చైర్మన్లు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అల్లూరి అశోక్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, గంద్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజీద్ ఖాన్, సంజీవ రెడ్డి అడ్డి భోజారెడ్డి, గోక గణేష్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, కొండ గంగాధర్ ,శాంతన్ రావు, మాల సంక్షేమ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కెరమెరి మే 31ప్రజాజ్యోతి** కెరమెరి మండల కేంద్రంలోని కుంరం భీం ఆదివాసీ భవన్లో గిరిజన సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ గారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు దళారుల ద్వారా మోసపోవద్దన్నారు. దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రంలోనే అమ్మాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు జొన్నలు అమ్మడానికి తీసుకువెళ్ళటకు రైతులు ఇబ్బందులు పడటం చూసి స్థానిక ప్రాంతంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిసిసి వారు మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ గారి ప్రత్యేక చొరవతో నేడు స్థానికంగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, మాజీ ఎంపీపీలు అబ్దుల్ కలాం, పెందోర్ మోతిరాం, మాజీ జడ్పీటీసీ దృపతబాయి, జిసిసి డిఎం సందీప్, జిసిసి మేనేజర్ తారచంద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంబాజీ, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ బి. టెక్ కోర్సులో ఎంపికైన సుంకరి వర్షిణి




**దిలావర్ పూర్ ,మే 31,( ప్రజాజ్యోతి ).**గౌతమ్ మోడల్ స్కూల్, నిర్మల్‌కు చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని సుంకరి వర్షిణి ప్రతిష్టాత్మకమైన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసరలోని 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బి.టెక్. కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది.సుంకరి వర్షిణి సాధించిన ఈ విజయం ఆమె కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ విజయంతో గౌతమ్ మోడల్ స్కూల్, నిర్మల్‌కు మరోసారి మంచి గుర్తింపు లభించిందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ మగులిరి వెంకట్ నారాయణ, సీఈఓ శ్రీ భారత్, డైరెక్టర్ శ్రీ శ్రీకాంత్, డీన్ శ్రీ రామ్‌దాస్, ప్రిన్సిపాల్ జగతి రెడ్డి మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది సుంకరి వర్షిణిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థిని భవిష్యత్ విద్యా ప్రయాణంలో మరింత విజయవంతం కావాలని కోరుతూ పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేసింది.

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణని సన్మానించిన బోరంచు శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, బి ఎల్ ఎ-2 ల సమావేశానికి' ము ఖ్య అతిథిగా వచ్చిన పెద్దపల్లి ఎంపీ, ఆదిలాబాద్ పార్లమెం ట్ ఇంచార్జి గడ్డం వంశీ కృష్ణ కి ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలి సి, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శాలువాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. అనంతరం బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్, టీపిసి సి ప్రధాన కార్యదర్శి రమేష్ బాబుని ఘణంగా సన్మానించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్‌లు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, మాజీ డి సిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్‌లు, ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణన హెచ్.ఎల్.ఓ లోపాల సవరణ, ఇందిరమ్మ ఇళ్ల మహా గృహ ప్రవేశాలను అత్యంత ప్రాధాన్యత తో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**అధికారులకు దిశా నిర్దేశం**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 31, (ప్రజా జ్యోతి)** జనగణన హెచ్.ఎల్.ఓ డేటాలోని లోపాల సవరణతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల మహా గృహప్రవేశాల కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టర్ క్యాం పు కార్యాలయం నుండి సం బంధిత జిల్లా, మండల, ము న్సిపల్ అధికారులకు ఆయన గూగుల్ మీట్ ద్వారా సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వ హించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణనకు సంబంధిం చిన హెచ్.ఎల్.ఓ డేటాలో ఉన్న అన్ని రకాల అసంబద్ధతలను, లో పాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా తక్షణమే సరిచేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ లో మాస్టర్ ట్రైనర్లు, సూప ర్వైజర్లు, చార్జ్ అధికారులు, వార్డు అధికారులు పూర్తి సమ న్వయంతో వ్యవహరించి త ప్పుల్లేని డేటాను సిద్ధం చేయా లని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, 'మహా గృహప్రవేశం' కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గృహ నిర్మా ణ శాఖకు చెందిన డీఈలు, ఏఈలు నిరంతరం క్షేత్రస్థాయి లో పర్యటిస్తూ పనుల ప్రగతి ని పర్యవేక్షించాలని, అధికారులు తమకు కేటాయించిన విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించకుండా వంద శాతం లక్ష్యాలను సాధించాలని హెచ్చరించారు. ఈ వర్చువల్ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, జిల్లా పరిషత్ సీఈఓ రవి, జిల్లా పంచాయతీ అధి కారి రమేష్, హౌసింగ్ పీడీ శం కర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీడీఓలు, చార్జ్ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సూపర్వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధి కారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

# నేడు కుమ్రం భీం-ఆసిఫాబాద్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి

**కొత్త గూడలో సామూహిక గృహప్రవేశాలు**

**రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం**

**ఏర్పాట్ల పరిశీలనకు వందే భారత్ ట్రైన్ లో**

**నేడు కాగజ్ న గర్‌కు మంత్రి జూపల్లి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 31: (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సో మవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించను న్నారు. కొత్తగూడలో తొలి విడత కింద నిర్మించిన ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన నున్నారు. అనంతరం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ పర్యటనకు సం బంధించిన ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం కాగజ్ నగర్‌కు చేరుకుని ఏర్పాట్లను క్షేత్రస్థా యి లో పరిశీలించారు. మధ్యా హ్నం ఒంటి గంటకు సికిం ద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ రైలులో బయ లుదేరి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో కాగజ్ న గర్‌కు చేరుకోనున్నారు. అనం తరం సభా ప్రాంగణం, పార్కిం గ్, హెలిపాడ్, ఇతర ఏర్పాట్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఇందిరమ్మ ఇళ్ల తొ లి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణ ప్రక్రి య ప్రారంభమైంది. రెండో వి డతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుంది. ఈ కార్యక్రమా న్ని ముఖ్యమంత్రి ఆసిఫాబాద్ జిల్లా నుంచే ప్రారంభించ నుం డడం ప్రాధాన్యం సంతరించు కుంది. సీఎం పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలి పారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే సభకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ప్రజాప్రతి నిధులు, అధికారులు ఏర్పాట్ల ప ర్యవేక్షణలో నిమగ్నమయ్యారు.

## నేడు కుమ్రం భీం-ఆసిఫాబాద్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి

**కొత్త గూడలో సామూహిక గృ హప్రవేశాలు**

**రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కు శ్రీకారం**

**ఏర్పాట్ల పరిశీలనకు వందే భారత్ ట్రైన్ లో నేడు కాగజ్ న గర్‌కు మంత్రి జూపల్లి**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 31: (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సో మవారం కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లాలో పర్యటించను న్నారు. కొత్తగూడలో తొలి విడత కింద నిర్మించిన ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సా మూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే బహి రంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతకు శ్రీకారం చుట్ట నున్నారు. ఈ పర్యటనకు సం బంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం కాగజ్ నగర్‌కు చేరుకుని ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యా హ్నం ఒంటి గంటకు సికిం ద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ రైలులో బయ లుదేరి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో కాగజ్ నగర్‌కు చేరుకోనున్నారు. అనంతరం సభా ప్రాంగణం, పార్కింగ్, హెలిపాడ్, ఇతర ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఇందిరమ్మ ఇళ్ల తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణ ప్రక్రి య ప్రారంభమైంది. రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఆసిఫాబాద్ జిల్లా నుంచే ప్రారంభించ నుండడం ప్రాధాన్యం సంతరించు కుంది. సీఎం పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహిం చనున్నట్లు అధికారులు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే సభకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏర్పాట్ల ప ర్యవేక్షణలో నిమగ్నమయ్యారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్,ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష

**42 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు న్యాయస్థానం శిక్షలు**

**35 మందికి జరిమానా, 4 మందికి జరిమానాతో పాటు బోథ్ కోర్టు లో సామాజిక సేవా శిక్ష**

**16 ఓపెన్ డ్రింకింగ్ కేసుల్లో జ రిమానా**

**ఇచ్చోడ, మే 31, (ప్రజా జ్యోతి)**ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధి లో మద్యం సేవించి వాహనా లు నడపడం, బహిరంగ ప్రదే శాల్లో మద్యం సేవించడం వం టి చట్టవ్యతిరేక చర్యలకు పా ల్పడిన వారిపై పోలీసులు ప్ర త్యేక డ్రైవ్ నిర్వహించారు. నమోదు చేసిన 42 డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసులను జేఎఫ్‌సీఎం బోథ్ న్యాయస్థానంలో హాజరు పరచగా, న్యాయమూర్తి కుం బా సందీప్ కుమార్ కేసులను విచారించి శిక్షలు విధించారు. మొత్తం 42 కేసుల్లో 35 మం దికి జరిమానా విధించగా, 4 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవా శిక్ష విధించ డం జరిగింది. నిందితులైన కురెలు అశోక్ కుమార్, పెం దురే సురేష్, ముండే పర మే శ్వర్‌లకు ఒక రోజు సాధారణ కారాగార శిక్ష విధించారు. ప్రజ లకు ఇబ్బందులు కలిగే విధం గా బహిరంగ ప్రదేశాల్లో మ ద్యం సేవించిన 16 మందిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమో దు చేసి జరిమానాలు విధిం చారు. ఈ సందర్భంగా ఇచోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ మాట్లా డుతూ, మద్యం సేవించి వా హనాలు నడపడం వల్ల ప్ర మాదాలు జరిగి అమాయ కుల ప్రాణాలు కోల్పోయే అ వకాశం ఉందని అన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై నిరంతరం ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబం ధనలు పాటిస్తూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు.

# గిరిజన గ్రామాల రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు






ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని గిరిజన గ్రామాల్లో రోడ్ల సమ స్యల పరిష్కారానికి ప్రత్యేక చ ర్యలు చేపట్టాలని సమగ్ర గిరి జన అభివృద్ధి సంస్థ (ఐటీడీ ఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులను ఆదే శించారు. శనివారం సాయంత్రం ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయ చాంబర్లో ఇంజ నీరింగ్ శాఖ అధికారులతో ని ర్వహించిన సమీక్ష సమావే శంలో ఆయన మాట్లాడారు. గిరిజన గ్రామాల్లో రోడ్ల పరిస్థి తి, మౌలిక వసతుల కల్పన, వివిధ అభివృద్ధి పనుల పు రోగతిపై అధికారులతో సమ గ్రంగా సమీక్షించారు. అత్యవ సర పరిస్థితుల్లో అంబులెన్స్ లు చేరుకోలేని గ్రామాలను గుర్తించి, అక్కడి రోడ్ల మర మ్మత్తు పనులను ప్రాధాన్యత ఆధారంగా చేపట్టాలని సూచించారు. ప్రజలకు అత్యవస ర వైద్య సేవలు సకాలంలో అందేలా రవాణా సౌకర్యాల ను మెరుగుపరచాల్సిన అవ సరం ఉందన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలు, రహదారుల నిర్వహణ, ఇతర మౌలిక వసతుల అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అ ధికారులు సమన్వయంతో పనిచేస్తూ వేగవంతమైన చర్య లు చేపట్టాలని ఆదేశించారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ ఆ ధ్వర్యంలో కొనసాగుతున్న అ భివృద్ధి పనుల పురోగతిని స మీక్షించిన ఆయన, వివిధ కా రణాలతో పెండింగ్‌లో ఉన్న ప నులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నా రు. పనుల నాణ్యత విష యంలో రాజీ పడకుండా నిర్దే శిత గడువులోగా పూర్తి చే యాలని సూచించారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్య త ఇస్తోందని, ప్రజలకు మెరు గైన మౌలిక వసతులు అందిం చడమే లక్ష్యమని ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి తెలి పారు. ఈ సమావేశంలో ఐటీ డీఏ ఇంజనీరింగ్ శాఖ అధి కారులు, సంబంధిత విభాగా ల అధికారులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను సంహరించే వారిని ఉపేక్షించేది లేదు

**నలుగురు వేటగాళ్ల అరెస్ట్**

**3 కత్తులు, ఒక బెండింగ్ వైర్, రెండు వాహనాలు, ఒక మొబై ల్ ఫోన్ స్వాధీనం**

**చిన్న మన్నూరు అటవీ ప్రాం తంలో వేటకు**

**ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్**



**ఇచ్చోడ, మే 31, (ప్రజా జ్యోతి)** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వ న్యప్రాణుల సంరక్షణకు భం గం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఇ చ్చోడ రూరల్ సీఐ సిహెచ్ ర మేష్ తెలిపారు. ఈ క్రమంలో ఆది వారం ఉదయం గుడిహ త్నూర్ మండల పరిధిలోని చిన్న మన్నూరు అటవీ ప్రాం తంలో వన్యప్రాణులను వేటా డేందుకు వెళ్లిన నలుగురు వ్య క్తులను గుడిహత్నూర్ ఎస్సై, సిబ్బంది అదుపులోకి తీసుకొా ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 3 కత్తు లు, 50 ఎఫ్ టి పొడవు గల ఒక ఉచ్చు రెండు మోటార్ సైకిళ్లు , ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొ న్నారు.

**అరెస్టు చేసిన నిందితులు**

అల్లకుంట లకన్ (21), తండ్రి లాలయ్య, పిట్టలవాడ, ఆది లాబాద్. అల్లకుంట తాళయ్య (40), తండ్రి ముకుందరావు, పిట్టలవాడ, ఆదిలాబాద్. అల్లకుంట తిరుపతి (21), తండ్రి పేరాజీ, పిట్టలవాడ, ఆదిలాబాద్. అల్లకుంట నాగ య్య (42), తండ్రి ముకుంద రావు, పిట్టల వాడ, ఆదిలా బాద్. నిందితులపై గుడి హ త్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొన సాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. వన్యప్రాణులను వేటాడడం, వాటికి హాని కలిగించడం చట్ట రీత్యా నేరమని, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వా రిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు వన్య ప్రాణుల సంరక్షణలో భాగస్వా ములు కావాలని, అనుమా నాస్పద వ్యక్తులు లేదా వేట కార్యకలాపాల గురించి సమా చారం ఉంటే వెంటనే పోలీసు లకు తెలియజేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో గుడి హ త్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ప్రజలతో మంచి సత్సంబం ధాలను ఏర్పరచుకోవడానికే సమ్మర్ క్యాంపులు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాల ను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలి**

**ముగిసిన సమ్మర్ క్యాంపు, 350 మంది పిల్లలకు సర్టిఫి కెట్ల అందజేత**

**కరాటే యోగ ప్రదర్శన, పోలీ సు జాగిలాలచే ప్రత్యేక ప్రదర్శ న**

**కబడ్డీ, వాలీబాల్, కరాటే, టే బుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగా, క్రికెట్, పిఈటి లలో నెల రోజు లపాటు శిక్షణ**

**జిల్లా వ్యాప్తంగా ఐదు చోట్ల 600 మంది విద్యార్థులతో వేసవి శిబిరం నిర్వహణ**






**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని చిన్నా రులు, పిల్లలకు ఆటవిడుపుగా వేసవి కాలం జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో జిల్లాలో 5 చోట్ల నెలరోజులపాటుగా పోలీ సు హెడ్ క్వార్టర్స్‌లో (దాదాపు 400), నార్నూర్ (60), ఇం ద్రవెల్లి(50), ఇచ్చోడ(40), బోథ్ (50) లలో వేసవి శిబిరాల ను నిర్వహించి ఈరోజు ము గింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 5 చోట్ల జిల్లా వ్యాప్తంగా దాదాపు 600 మంది వి ద్యార్థులు సమ్మర్ క్యాంపులలో పాల్గొన్నారు. ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి చిన్నారుల కరతాల ధ్వనుల నడుమ ఘన స్వాగతాన్ని పలికా రు. తదుపరి చిన్నారులచే యోగ, కరాటే చిన్నారులు నెల రోజుల పాటు తీసుకున్న శిక్షణను ప్రదర్శించారు. తదుపరి జిల్లా పోలీసు జాగిలాల బృందం, పోలీసు జాగిలాలు చేసే వివిధ రకాలైనటు వంటి విధులను చిన్నారులకు సవి వరంగా వివరించి, ప్రదర్శన చే శారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినీ వి ద్యార్థులకు చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచు కొని వాటిని సాధించేదిశగా కృషి చేయాలని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా క్రమశిక్షణను తప్పనిసరిగా అలవర్చు కోవాలని సూచించారు. పిల్లలకు వ్యాయామం శారీరక అలవాట్లను తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం గా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకున్నప్పుడు దానికి మించిన ఆస్తులు లేకుండా ఉంటాయని తెలిపారు. ప్రతిరోజు ఏదైనా ఒక మంచి అలవాటును అల వర్చుకోవా లని తెలిపారు. ఏదైనా ఒక హాబీ ఏర్పాటు చేసుకొని దా న్నిని కచ్చితంగా పాటించే దిశగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఏర్పాటు చేసుకోవాల్సిన హాబీలలో పుస్తకాలు చదవడం, డాన్సింగ్, శారీరకంగా కష్టపడే ఆటలు, వంటలు, గార్డెనింగ్ ఇలాంటివి నేర్చుకోవాలని తెలిపారు. వీటివల్ల ఓర్పు వినయం మంచి అలవాట్లు వస్తాయని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతానికి కృషి చేసిన రిజర్వ్ సిబ్బంది మరియు యోగా టీచర్, కరాటే టీచర్, గేమ్స్ టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి మౌనిక, బి సురేందర్‌రావు, ఉట్నూరు ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ ధూమపానాన్ని ప్రో త్సహిస్తున్న ఆరుగురు దుకా ణ యజమానులపై చర్యలు

గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేసి ధూమపానానికి ప్రోత్సాహం

ప్రత్యేక డ్రైవ్‌లో ఆరుగురిపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పె ట్టీ కేసులు నమోదు

వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పట్టణంలో బహి రంగ ధూమపానాన్ని ప్రోత్సహిస్తూ తమ దుకాణాల వద్ద గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేసిన ఆరుగురు దుకాణ యజమాను లపై కేసులు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ బి. సు నీల్ కుమార్ తెలిపారు.ఆదివారం జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీసులు పట్ట ణంలోని స్టేడియం పరిసర ప్రాంతాలు, ఖానాపూర్, బొక్క లగూడ, కుమ్మరికుంట, శాంతినగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. తనిఖీలలో భాగంగా దుకాణాల వద్ద గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేసి ప్రజ లను బహిరంగ ధూమపానా నికి ప్రోత్సహిస్తున్న ఆరుగురు దుకాణ యజమానులను గు ర్తించి వారి పై కేసులు నమో దు చేశారు.

**కేసు నమోదు చేయబడిన నిందితులు:**

మిట్టత్ రాజారపు శంకర్‌కు మారుడు, వయస్సు 50 సం వత్సరాలు, కిరాణాదుకాణం, కుమ్మరికుంట. పెద్దపల్లి సా యితేజ రాజేశ్వర్ కుమారు డు, వయస్సు 28 సంవత్స రాలు, కిరాణా దుకాణం, కుమ్మరికుంట.ఎం.డి. సిరాజ్ బుర్హాన్ కుమారుడు, వయ స్సు 39 సంవత్సరాలు, బేకరీ వ్యాపారి, మసూద్ నగర్. సయ్యద్ ఆసిఫ్ సయ్యద్ అఫీజ్ కుమారుడు, వయస్సు 35 సంవత్సరాలు, పాన్ షా ప్, శాంతినగర్. షేక్ అహ్మద్ షేక్ నాసర్ కుమారుడు, వ యస్సు 55 సంవత్సరాలు, పాన్ షాప్, అంబేద్కర్ నగర్. ఎస్.డి. షోయబ్ ఎస్.డి. జా ఫర్ కుమారుడు, వయస్సు 27 సంవత్సరాలు, పాన్ షాప్, శాంతినగర్.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బహిరంగ ధూమపానం పై నిరంతరం ప్రత్యేక తనిఖీలు కొనసాగు తాయని, నిబంధనలు ఉల్లం ఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ హెచ్చరించారు.వీటి వల్ల గం జాయి లాంటి నిషేధిత పదా ర్థాలు యువత సేవించే అవ కాశాలు ఉన్నందున ఇలాంటి వాటిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరల తిరిగి వీటి ని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకోవడానికే సమ్మర్ క్యాంపులు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల ను ఏర్పరచుకొని వాటిని సా ధించే దిశగా కృషి చేయాలి**

**ముగిసిన సమ్మర్ క్యాంపు, 35 0 మంది పిల్లలకు సర్టిఫికెట్లు**

**కరాటే యోగ ప్రదర్శన, పోలీ సు జాగిలాలచే ప్రత్యేక ప్రదర్శన**

**కబడ్డీ, వాలీబాల్, కరాటే, టే బుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగా, క్రికెట్, పిఈటి లలో నెల రోజు లపాటు శిక్షణ**

**జిల్లా వ్యాప్తంగా ఐదు చోట్ల 600 మంది విద్యార్థులతో వేసవి శిబిరం నిర్వహణ**







**ఆదిలాబాద్ బ్యూరో, మే 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని చిన్నా రులు, పిల్లలకు ఆటవిడుపు గా వేసవి కాలం జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో జిల్లాలో 5 చో ట్ల నెలరోజులపాటుగా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో (దాదాపు 400), నార్నూర్(60), ఇం ద్రవెల్లి(50 ), ఇచ్చోడ(40), బోథ్ (50) లలో వేసవి శిబిరాల ను నిర్వహించి ఆది వారం ముగింపు కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేశారు. 5 చోట్ల జిల్లా వ్యాప్తంగా దాదాపు 600 మంది విద్యార్థులు సమ్మర్ క్యాంపుల నందు పాల్గొనడం జరిగింది. ఈరోజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు తమ అమూల్య మైన సందేశాన్ని అందజేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి చి న్నారుల కరతాల ధ్వనుల నడుమ ఘన స్వాగతాన్ని పలికారు. తదుపరి చిన్నా రులచే యోగ, కరాటే నందు చిన్నారులు నెలరోజుల పాటు తీసుకున్న శిక్షణను ప్రదర్శిం చారు. తదుపరి జిల్లా పోలీసు జాగిలాల బృందం, పోలీసు జాగిలాలు చేసే వివిధ రకాలై నటువంటి విధులను చిన్నా రులకు సవివరంగా వివరించి, ప్రదర్శన చేశారు. తదుపరి జి ల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యా ర్థినీ విద్యార్థులకు చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలను ఏ ర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా క్రమశిక్షణ ను తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. పిల్లలకు వ్యాయామం శారీరక అలవాట్లను తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకున్నప్పుడు దానికి మించిన ఆస్తులు లేకుండా ఉంటా యని తెలిపారు. ప్రతిరోజు ఏదైనా ఒక మంచి అలవాటు ను అలవర్చుకోవాలని తెలిపారు. ఏదైనా ఒక హాబీ ఏర్పా టు చేసుకొని దానిని కచ్చితంగా పాటించే దిశగా కృషి చే యాలన్నారు. ముఖ్యంగా ఏర్పాటు చేసుకోవాల్సిన హాబీ లలో పుస్తకాలు చదవడం, డాన్సింగ్, శారీరకంగా కష్టపడే ఆటలు, వంటలు, గార్డెనింగ్ ఇలాంటివి నేర్చుకోవాలని తెలిపారు. వీటివల్ల ఓర్పు వినయం మంచి అలవాట్లు వస్తాయని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ విజయవం తానికి కృషి చేసిన రిజర్వ్ సిబ్బంది యోగా టీచర్, కరాటే టీచర్, గేమ్స్ టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు పి మౌనిక, బి సురేందర్ రావు, ఉట్నూరు ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాం త్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు

**ఆయా పనులలో నిమగ్నమై ఉన్నందున జూన్ 1న ప్రజావాణి రద్దు**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**మే 31, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు ఆయా పనులలో నిమగ్నమై ఉన్నందున జూన్ 1వ తేదీన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## రేపు కుమ్రం భీం-ఆసిఫాబాద్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి

**రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**విద్యుత్ మౌలిక సదుపాయాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టు, మున్సిపల్ అభివృద్ధి పనులకు శ్రీకారం**



**కెరమెరి మే 31(ప్రజా జ్యోతి** కుమ్రం భీం ఆసిఫాబాద్, జూన్ 1 ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం కుమ్రం భీం-ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మొత్తం రూ.112.14 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.ఈ పర్యటనలో భాగంగా చింతలమానేపల్లి మండలంలోని కౌటాల (రవీంద్రనగర్ క్యాంపు నం-2) గ్రామంలో ఏర్పాటు చేయనున్న 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.56.55 కోట్లు. రెబ్బెన మండలం నాంబాల్ గ్రామంలో రూ.6 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సౌర విద్యుత్ ప్లాంట్ పనులకు కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు.అదే విధంగా చింతలమానేపల్లి, గుడ్లబోరి, కాపువాడ, చింతకుంట, అంకుషాపూర్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల పనులకు కూడా ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఉపకేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి రానుంది.జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో రూ.15 కోట్లతో చేపట్టనున్న తొమ్మిది అభివృద్ధి పనులు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో రూ.18.70 కోట్లతో చేపట్టనున్న ఎనిమిది అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ, పునరుత్పాదక ఇంధన వినియోగ ప్రోత్సాహం, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి జూపల్లి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు

## జూన్ 1న ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ కె.హరిత




**కెరమెరి మే 31, ప్రజాజ్యోతి** జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు ఆయా పనులలో నిమగ్నమై ఉన్నందున జూన్ 1వ తేదీన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి స్వాగతం తెలియజేస్తున్నాము.

నిరుద్యోగ యువత సమస్య ను పరిష్కారించాలి రాజీవ్ యువ వికాస్ పథకాని అమలు చేయాలి

నిరుద్యోగ భృతి అమలు చేయాలి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

రెబ్బెన మండలానికి క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలి

మండలంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాలో సౌకర్యాలు కల్పించాలి కొత్త పుస్తకాలు నిరుద్యోగ యువతకు అందించాలి

ఎస్ పి ఎం కంపెనీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

సాంఘీక సంక్షేమ గురుకు కళాశాల పాఠశాల భవనం మంజూరు చేసి నిధులు విడుదల చేయాలి

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం

రెబ్బెన మండలంలోని గ్రామాలకు మంజూరైన బిటి రోడ్లకు నిధులు విడుదల చేయాలి



**కేరమేరి మే 31( ప్రజా జ్యోతి )** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నరని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం అన్నారు ముఖ్యంగా మండలంలో క్రీడామైదానం లేక క్రీడాకారులు తమ నైపుణ్యతను కోల్పోతున్నారు. క్రీడామైదానం లేక క్రీడాకారులు వారి నైపుణ్యతను వెలికి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది, ముఖ్యమంత్రి గారు ఆశీర్వాదా జిల్లాలో రెబ్బెన మండలానికి క్రీడా మైదానం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. కాగజ్నగర్ పట్టణంలో ఉన్న ఎస్.పి.ఎం ఫ్యాక్టరీలో జిల్లా వాసులకి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాము. అదేవిధంగా జిల్లాలో విద్యపై దృష్టి సారించాలి, వైద్య సౌకర్యాలు కల్పించాలి, ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు చాపిడి శివ ఉపాధ్యక్షులు చల్లూరి క్రిష్ణ మండల సహాయ కార్యదర్శి డోంగ్రి గజానంద్ పాల్గొన్నారు

## కుమురం భీం జిల్లా కు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా స్వాగతం తెలియజేస్తున్నాము

నిరుద్యోగయువతసమస్య ను పరిష్కారించాలి రాజీవ్ యువ వికాస్ పథకాని అమలు చేసి నిరుద్యోగ భృతి అమలు చేయాలి

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలిజిల్లాలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

జిల్లాలో క్రీడా మైదానలకు స్థలలు కేటాయించాలి ఆసిఫాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను క్రీడాకారులకుఇవ్వాలి

మండల లో గ్రంథాలయాలో సౌకర్యాలు కల్పించాలి కొత్త పుస్తకాలు నిరుద్యోగ యువతకు అందించాలి

ఎస్ పి ఎం కంపెనీలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి జిల్లాలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్

**కేరమరి మే 31(ప్రజసజ్యోతి )**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు, అన్ని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికనంద్ గొడిసెల కార్తీక్ అన్నరు, ముఖ్యంగా జిల్లాలో క్రీడా మైదానంలేక క్రీడాకారులు తమ నైపుణ్యతను కోల్పోతున్నారు ఆన్నారు. జిల్లాలో అనేకమంది వివిధ క్రీడలలో నైపుణ్యాలు కలిగి ఉన్నప్పటికీ క్రీడా మైదానం లేక రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలలో రాణించలేకపోతున్నారు అన్నారు గతంలో పోరాడి తెచ్చుకున్న క్రీడా మైదానాన్ని పోలీసు శాఖ కి పరేడ్ గ్రౌండ్ గా మార్చడం దానితో క్రీడాకారులు వారి నైపుణ్యతను వెలికి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది, ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదంతో జిల్లా కేంద్రంలో పోలీసు వారు తీసుకున్న క్రీడ మైదానానియువతకి ఇచ్చే విధంగా చూడాలనీఆన్నారు క్రీడాకారులకు అందుబాటులో తేలని డిమాండ్ చేస్తున్నాం. జిల్లాలో డివై ఎస్ ఒ క్రీడా అధికారని నియమించాలి, అదేవిధంగా వివిధ మండలాలలో గ్రంథాలయాలు ఉన్నప్పటికీ సరైన సౌకర్యాలు లేక నిరుద్యోగులు యువత ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. నోటిఫికేషన్లు కోసం ఎదురుచూస్తున్నా యువత చదువుకోటానికి పుస్తకాలు లేని పరిస్థితి ఉంది, కొత్త పుస్తకాలు అందించాలని తెలుగు అకాడమీ ఇవ్వాలని కోరుతున్నాము, వీటితోపాటు జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అది ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆనరు అదే కాకుండా కాగజ్ నగర్ పట్టణంలో ఉన్నఎస్ పి ఎం ఫ్యాక్టరీలో జిల్లా వాసులకి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాము. అదేవిధంగా జిల్లాలో విద్యపై దృష్టి సారించాలి, వైద్య సౌకర్యాలు కల్పించాలి, ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలి, ఆన్నారు కుమురాం భీం జిల్లాలో తిర్యణి కెరమెరి వాంకిడి సిర్పూర్ యు జైనూరు మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావడానికి సరైన వంతేనలు రోడ్లు లేఖ తీవ్ర ఇబంది పడుతున్నారు నూతన వంతెనాలకు మరియు రోడ్లకు నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలి డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ప్రజల మధ్యే మంత్రి ప్రయాణం

**సీఎం పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు వందే భారత్‌లో జూపల్లి**




**ఆసిఫాబాద్ మే 31 ప్రజా జ్యోతి** రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు స్వల్ప దూరాలకే హెలికాప్టర్లు వినియోగిస్తున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు నిరాడంబరత చాటుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు ఆయన ఆదివారం సికింద్రాబాద్ నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో కాగజ్‌నగర్‌కు చేరుకున్నారు. భద్రతా సిబ్బంది, పీఏతో కలిసి సాధారణ ప్రయాణికుల మధ్యే ప్రయాణించిన మంత్రి జూపల్లి, రైలులోనే భోజనం చేస్తూ తోటి ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోనే అత్యంత దూర ప్రాంతాల్లో ఒకటైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు హెలికాప్టర్ వినియోగించకుండా రైలు మార్గాన్ని ఎంచుకోవడం ప్రజాధనంపై ఆయనకున్న బాధ్యతకు నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు. ప్రజాధనం ఆదా, ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రజా రవాణాను వినియోగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**సైకిల్ నుంచి వందే భారత్ వరకు..**

మంత్రి జూపల్లి కృష్ణారావు రాజకీయ జీవితం మొత్తం ప్రజల మధ్యే సాగింది. కొల్లాపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ వార్డుల పర్యటనల సందర్భంగా సైకిల్‌పై తిరుగుతూ ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవడం ఆయన ప్రత్యేకత. ఇటీవల ఆసిఫాబాద్ జిల్లా అటవీ ప్రాంతంలోని మారుమూల హాస్టల్‌లో మొబైల్ నెట్‌వర్క్ కూడా లేకపోయినా, భద్రతా సిబ్బంది హెచ్చరించినా విద్యార్థులతో కలిసి అక్కడే బస చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా జిల్లా పర్యటనల సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోనే సిబ్బందితో బస చేస్తూ సమీక్షలు నిర్వహించడం ఆయన పనితీరుకు అద్దం పడుతోంది.

**రివర్స్ టూరిజంతో సంచలనం..**

పర్యాటక మంత్రిగా ఉన్నప్పుడు జూపల్లి "రివర్స్ టూరిజం"కు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చెంచు, గిరిజన, ఆదివాసీ కుటుంబాలకు చెందిన 200 మందిని హైదరాబాద్ తీసుకువచ్చి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, శాసనసభ, నూతన సచివాలయం, గోల్కొండ కోట, చౌమహల్లా ప్యాలెస్, కుతుబ్ షాహీ సమాధులను ఏసీ బస్సుల్లో చూపించారు. తారామతి బరాదరిలో వసతి కల్పించి రాజధాని అభివృద్ధిని ప్రత్యక్షంగా చూపించారు. దేశంలోనే అరుదైన సామాజిక పర్యాటక కార్యక్రమంగా ఇది నిలిచింది. కాగజ్‌నగర్ చేరుకున్న అనంతరం మంత్రి జూపల్లి సీఎం సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, వేదిక ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమీక్షించనున్నారు. ఆదివారం కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రెండో విడత ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు.

# కుమురం భీం జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు స్వాగతం

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి, నిరుద్యోగ భృతి అందజేయాలి

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, ఎస్పీఎంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి:

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టీకానంద్, గోడిసెల కార్తీక్: డిమాండ్

**మే 31 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కు స్వాగతం తెలిపిన భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా వ్యాప్తంగా నిరుద్యో గులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుకున్నా రని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగు లపై దృష్టి సాదించాలని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ భృతిని అందజే యాలని అన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అదేవిధంగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని గ్రంథాలయాల్లో సౌకర్యాలు కల్పించి నిరుద్యోగ యువతకు కొత్త పుస్తకాలు అందజేయా.లని తెలిపారు. జిల్లాలో క్రీడా మైదానాలకు స్థలాలు కేటాయించాలని ఆసిఫాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను క్రీడాకారులకు అందజేయాలని కోరారు. జిల్లాలోని సిర్పూర్ కాగజ్ నగర్ లో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లులో స్థానికు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అదేవిధంగా కొత్త పరిశ్రమలను ఏర్పా టు చేయాలని డిమాండ్ చేశారు.అంతరం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు,గేడం టీకానంద్, గోడిసెల మాట్లాడుతూ..జిల్లాలో క్రీడా మైదానం లేక క్రీడా కారులు తమ నైపుణ్య తను పోతున్నారని అన్నారు.జిల్లాలో అనేక మంది వివిధ క్రీడలలో నైపుణ్యాలు కలిగి ఉన్నప్పటికీ క్రీడా మైదానం లేక రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలలో రాణించలేక పోతున్నారని అన్నారు. గతంలో పోరాడి తెచ్చుకున్న క్రీడా మైదానాన్ని పోలీసు శాఖ కు పరేడ్ గ్రౌండ్‌గా మార్చడం దానితో క్రీడాకారులు వారి నైపుణ్యతను వెలికి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని అన్నారు., ముఖ్య మంత్రి ఆశీర్వాదంతో జిల్లా కేంద్రంలో పోలీసు వారు తీసుకున్న క్రీడ మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకు వచ్చి యువతకు ఆడు కోవడానికి ఇచ్చే విధంగా చూడాలనీ డిమాండ్ చేశారు.జిల్లాలో




డివైఎస్ఓ క్రీడా అధికారని నియ మించాలని అన్నారు. అదేవిధంగా వివిధ మండ లాలలో గ్రంథాలయాలు ఉన్నప్పటికీ సరైన సౌక ర్యాలు లేక నిరుద్యోగులు యువత ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు.. నోటిఫికేషన్లు కోసం ఎదురుచూస్తున్నా యువత చదువుకోటానికి పుస్తకాలు లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. యువతకుకొత్త పుస్తకాలు అందించాలని తెలుగు అకాడమీ ఇవ్వాలని కోరారు.వీటితోపాటు జిల్లాలో నూతన పరిశ్ర మలు ఏర్పాటు చేయాల ని దానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలో ఉన్న సిర్పూర్ పేపర్ మిల్ ఫ్యాక్టరీలో జిల్లా వాసులకి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా జిల్లా లో విద్యపై దృష్టి సారించా లని అన్నారు.ప్రతి గ్రామం లోమెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సౌకర్యా లు కల్పించాలని అన్నారు ప్రజల ఆరోగ్యంపై దృష్టి సాధించాలని అన్నారు. కొముురం భీం జిల్లాలో తిర్యణి,కెరమెరి, వాంకిడి, సిర్పూర్‌యు, జైనూరు మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావడానికి సరైన వంతేనలు రోడ్లు లేఖ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నూతన వంతెనాలకు, నిధులు మంజూరు చేసి రోడ్లు నిర్మించాలని అన్నారు.జిల్లా వాసుల ప్రతి సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు.


## తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో

**కెరమెరి మండలం కొతారి,కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతలో ప్రజలు ట్రాఫిక్, పార్కింగ్ నిబంధనలు పాటించాలి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్:**

**మే 31, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆ శుభవార్ జిల్లా కేరమేరీ మండలం కొతారి, సిర్పూర్(టి) నియోజక వర్గంలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతా ల్లో ట్రాఫిక్ అదేవిధంగా పార్కింగ్ నిబంధనలను ప్రజలు పాటించాలని జిల్లా ఎస్పీ నీతిక ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ నీతిక పంత్ మాట్లాడుతూ మంచిర్యాల నుండి వచ్చే వారు ఇందిరానగర్ దాటిన తర్వాత ఎడమ వైపున (పబ్లిక్ మీటింగ్ కి ముందు ) పార్కింగ్ స్థలం ఉంటుందని అన్నారు.అదేవిధంగా ఆసిఫాబాద్ నుండి వచ్చేవారికి కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద సర్వీస్ రోడ్డుకు ఎడమ వైపున (కాగజ్ నగర్ కాటన్ మిల్లుకు ముందు భాగం లో ) వాహనాల పార్కింగ్ స్థలం ఉంటుందని తెలిపారు. కాగజ్నగర్ నుండి వచ్చే వారికి ఎడమవైపున ఉన్న కన్యకా కాటన్ మిల్లుకు ముందు భాగంలో పార్కింగ్ స్థలం ఉంటుందని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి "కాగజనగర్ ఞ రోడ్" వద్ద సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ అమలులో




ఉంటుందని సూచించారు సర్వీస్ రోడ్డుపైన భారీ వాహనాలకు అనుమతి లేదని అన్నారు.కాగజ్నగర్ వైపు నుండి ఎక్స్ రోడ్ వైపు వచ్చే వాహనాలకు, కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ నుండి కాగజ్నగర్ వైపు వెళ్లే భారీ వాహనాలకు ముఖ్యమంత్రి మీటింగ్ ముగిసే వరకు అనుమతి లేదన్నారు.అన్ని ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఎవరికి కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లో వారు వాహనాలను నిలపాలని అన్నారు. పశువులకు పశువులను రోడ్లపైకి అనుమతించవద్దని సూచించారు.సీఎం పర్యటన ముగిసేంత వరకు రోడ్లపై ఎటువంటి వాహనాలు నిల్ప రాదని అన్నారు.సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు నుండి కెరమెరి టూ ఆసిఫాబాద్ వైపు, అలాగే ఆసిఫాబాద్ నుండి కెరమెరి వైపు భారీ వాహనాలు అనుమతించ బడవు అని అన్నారు. ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించి ట్రాఫిక్ ఆంక్షలు,భద్రత సూచన లను పాటించి తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చెయ్యా లని జిల్లా ఎస్పీ నీతిక పంత్ కోరారు.

## జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి జూపల్లికి ఘన స్వాగతం



**మంచిర్యాల, 31,మే (ప్రజాజ్యోతి):**నేడు (జూన్ 1న) ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ఆబ్కారీ, మధ్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం రాత్రి మంచిర్యాల జిల్లాకు చేరుకున్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలోని సి.సి.సి.లో ఉన్న సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న మంత్రికి జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ఏసీపీ ప్రకాష్ తదితర అధికారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేసి స్వాగతం తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు కార్యక్రమాల నిర్వహణపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. జిల్లా యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## పిడుగుపాటుకు వలస కూలీ దంపతులు బలి

**కైరిగూడలో విషాదం.. మరొకరికి గాయాలు**

**బాధిత కుటుంబానికి సాయం చేస్తామని సర్పంచ్ హామీ**





కొమురంభీం ఆసిఫాబాద్ రెబ్బెన మండలం కైరిగూడ గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు వలస కూలీ దంపతులు దుర్మరణం చెందారు. తిర్యాని మండలం చిలిమేళ గ్రామానికి చెందిన టేకం భీము, 50, భార్య టేకం రాజుబాయి, 45, గత కొన్ని రోజులుగా కైరిగూడలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరొక వ్యక్తికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కైరిగూడ సర్పంచ్ అజ్మీర సంధ్యారాణి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అధికారులకు సమాచారం అందించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సాయం అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సీఎం పర్యటన పై గంపేడు ఆశలు



**మంచిర్యాలరూరల్ మే31 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో మంచిర్యాల ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆసిఫాబాద్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి మంచిర్యాలకు రానున్నారనే సమాచారం రావడంతో జిల్లాలోని వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలకు ఈ పర్యటన ద్వారా పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా సింగరేణి కార్మికులు,స్థానిక ప్రజలు నస్పూర్,శివార్ల ప్రాంతాల్లోని సింగరేణి నివాస గృహాలకు సంబంధించిన యాజమాన్య పట్టాల అంశంపై ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి,అర్హులైన కుటుంబాలకు పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పట్టాల పంపిణీ జరిగితే వేలాది కుటుంబాలకు భరోసా లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఆరోగ్య రంగానికి సంబంధించిన అంశాలు కూడా ప్రజల ఆశల్లో ప్రధానంగా నిలిచాయి.మంచిర్యాల కాలేజీ రోడ్డులో నిర్మాణం పూర్తికి చేరుకున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మితమవుతున్న ఈ ఆసుపత్రి ప్రారంభమైతే జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదేవిధంగా ఐబీ చౌరస్తా సమీపంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.గుండె, మూత్రపిండాలు, న్యూరాలజీ తదితర ప్రత్యేక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి రావాలంటే ఈప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతు న్నారు.గుడిపేటలోని మెడికల్ కాలేజీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నా రు.వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులు సైతం ముఖ్యమంత్రి పర్యటనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న జాప్యాలు తేమ శాతం పేరుతో జరుగు తున్న కోతలు, రవాణా సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేగంగా సేకరించడంతో పాటు ఎలాంటి కటింగ్‌లు లేకుండా కొనుగోళ్లు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.సామాజిక సంక్షేమ పథకాల లబ్ధిదారులు కూడా ఈపర్యటనపై ఆశతో ఉన్నారు. వృద్ధులు, వితంతువులు,వికలాంగుల కు అందిస్తున్న పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నారు.పెరుగుతున్న జీవన వ్యయాల దృష్ట్యా పెన్షన్లను పెంచితే తమకు ఆర్థిక భరోసా కలుగుతుందని లబ్ధిదారులు చెబుతున్నారు.మరోవైపు నిరుద్యోగ యువత దృష్టి కూడా ముఖ్యమంత్రి పర్యటనపైనే ఉంది.లక్షకు పైగా జనాభా కలిగిన మంచిర్యాల పట్టణంతో పాటు జిల్లాలోని అనేక మంది యువత ఉన్నత విద్యను పూర్తిచేసినా తగిన ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జిల్లాలో నైపుణ్యాభి వృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి,పరిశ్రమలను ప్రోత్సహించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు.స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు,ప్రత్యేక పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి హామీలు వస్తాయోనన్న ఆసక్తి ప్రస్తుతం సర్వత్రా నెలకొంది. నాప్రజల ఎన్నో రోజుల ఆశలకు ఈ పర్యటన సమాధానం అవుతుందా,లేక మరోసారి హామీలకే పరిమితమవుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.ప్రస్తుతం మాత్రం మంచిర్యాల ప్రజల చూపంతా ముఖ్యమం త్రి పర్యటనపైనే కేంద్రీకృతమైంది.

## నేడు ఆసిఫాబాద్‌కు సీఎం రేవంత్

**రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**విద్యుత్ ఉపకేంద్రాలు, సోలార్ ప్లాంట్, మున్సిపల్ పనులకు శ్రీకారం**

**ఆసిఫాబాద్ మే 31 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మొత్తం రూ.112.14 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

### విద్యుత్ రంగానికి ప్రాధాన్యత

ఈ పర్యటనలో భాగంగా చింతలమానేపల్లి మండలంలోని కౌటాల రవీంద్రనగర్ క్యాంపు నం–2 గ్రామంలో రూ.56.55 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

అదే విధంగా చింతలమానేపల్లి, గుడ్లబోరి, కావువాడ, చింతకుంట, అంకుషాపూర్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల పనులకు కూడా సీఎం శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఉపకేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి రానుంది.

### సోలార్ విద్యుత్‌కు ప్రోత్సాహం

రెబ్బెన మండలం నాంబాల్ గ్రామంలో రూ.6 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సౌర విద్యుత్ ప్లాంట్ పనులకు కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.



### మున్సిపాలిటీల అభివృద్ధి

జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో రూ.15 కోట్లతో చేపట్టనున్న తొమ్మిది అభివృద్ధి పనులు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో రూ.18.70 కోట్లతో చేపట్టనున్న ఎనిమిది అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ, పునరుత్పాదక ఇంధన వినియోగ ప్రోత్సాహం, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు.

## కొత్తగూడలో సీఎం సభా ఏర్పాట్లు పరిశీలించిన పీఎస్ఆర్

**అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**సమన్వయంతో పనిచేయాలని ఆదేశం**



**కేరమేరి మే 31 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదివారము కొత్తగూడ, తగుడ గ్రామాల్లో పరిశీలించారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల అభిమాన అధికారి ఏఈఓ గౌసియా బేగం బదిలీపై వెళ్తున్న సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించి న పెంచికల్పేట్ రైతులు



**మే 31, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని పెంచికల్‌పేట్ మండలం చేడువాయి క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ) గౌసియా బేగం గత కొన్ని సంవత్సరా లుగా రైతులకు అత్యుత్తమ సేవలందించి, బదిలీపై తాళ్లగురిజాలకు వెళ్తున్న సందర్భంగా పోత పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పోతపల్లి,గుంట్లపేట గ్రామాల రైతులు వారి యొక్క అభిమాన అధికారి గౌసియా బేగం ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. గౌసియా బేగం విధి నిర్వహణలో ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి, సానుకూలంగా స్పందిస్తూ తమ సమస్యలను ఎప్పటికీ పరిష్కరించే వారని అన్నారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని, బదిలీపై వెళ్తున్న చోట కూడా రైతులకు మరింత సహాయ సహకారాలు అందించి పారదర్శకతతో జవాబుదారీతనంగా సేవలు అందిస్తూ ఉన్నత పదవులు చేపట్టాలని కాంక్షించారు.కార్యక్రమం లో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు మంత్రి పొన్నం ప్రభాకర్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ విజయ రమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృధికి కృషి గండ్ర యాదగిరి రావు

**రాజన్న సిరిసిల్ల :** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తాం అని నవతేజ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చైర్మన్ గండ్ర యాదగిరి రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మాణం చేశారని, ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. కోరుట్లపేట గ్రామశాఖ అధ్యక్షుడు లోకుర్తి బాలమల్లు, ఆలయ నిర్వాహకులు చిదుగు గోవర్ధన్ గౌడ్, సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పల్లకిలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు వైభవంగా గిరి ప్రదక్షణ..!

**తంగళ్లపల్లి, మే 31:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు విశేష పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణ , స్వామివారి ఉత్సవ మూర్తులకు పల్లకిలో గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహం తొలగింపు.. వీ హనుమంతరావు ఆందోళన

ఖమ్మంలో అధికారులు దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించారు. ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డున గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అధికారులు తొలగించడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు నిరసన తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించడం దారుణమని, తొలగించిన విగ్రహాన్ని వెంటనే అదే స్థానంలో పునఃప్రతిష్ఠించాలని స్థానిక నేతలతో కలిసి వీహెచ్ హనుమంతరావు డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులు నేతృత్వం వహిస్తున్న ఖమ్మంలో రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించడం, ఆ విగ్రహాన్ని తొలగింపునకు వ్యతిరేకంగా సొంత పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆందోళన చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## పీసీబీలో ఇంటి దొంగలు...

హైదరాబాద్

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్న కంప్యూటరైజ్ తనిఖీ విధానంపై తీవ్రమైన అభ్యంతరాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమల్లో ఏ నెలలో తనిఖీలు జరుగుతాయనే సమాచారాన్ని ముందే యాజమాన్యాలకు, అధికారులకు చేరవేయడం వల్ల ఉల్లంఘనదారులకు అది అనుకూలంగా మారుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల లోపాలను ముందే సరిదిద్దుకోవడం లేదా అధికారులను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉంటోందని తెలుస్తోంది.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా 'సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' రూపొందించిన ఒక ప్రత్యేక టూల్ ద్వారా ఈ కంప్యూటరైజ్ తనిఖీలను పీసీబీ చేపడుతోంది. ఈ విధానంలో ప్రతి నెలా 70 నుండి 120 వరకు పరిశ్రమలలో తనిఖీలు నిర్వహిస్తుండగా, అందులో దాదాపు 30 వరకు రాజధాని పరిధిలోని మూడు జిల్లాల్లోనే ఉంటున్నాయి. ఏ అధికారి ఎక్కడ తనిఖీ చేయాలో పీసీబీ కార్యాలయంలోని ప్రత్యేక విభాగం నిర్ణయిస్తుంది. ఈ తనిఖీల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచుతున్నారు. అయితే, ఈ పద్ధతిని పక్కనపెట్టి ఆకస్మిక తనిఖీలు చేసేలా ఒక పటిష్టమైన ప్రత్యేక వ్యవస్థను తీసుకురావాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు.పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య ఉద్గారాల తీవ్రతను బట్టి వాటిని రెడ్, ఆరెంజ్, గ్రీన్ కేటగిరీలుగా విభజించి ఈ తనిఖీలు జరపాలి. గతంలో నిబంధనలు పాటించిన రికార్డులను బట్టి తనిఖీలను కేటాయిస్తారు. ఇన్ స్పెక్టర్లకు ఈ బాధ్యతలను రాండమ్‌గా లేదా రిస్క్ ఆధారంగా టూల్ ద్వారా కేటాయించడం జరుగుతుంది. తనిఖీ పూర్తయిన తర్వాత వాటర్, ఎయిర్ యాక్ట్ల ప్రకారం 72 గంటల్లోగా ఇన్స్‌పెక్షన్ రిపోర్టును ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వ్యర్థాల శుద్ధి, వాయు కాలుష్య మూలాలు, నియంత్రణ పరికరాలు, ప్రమాదకర వ్యర్థాల ఉత్పత్తి , వాటి నిల్వ, పారవేత వంటి కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరచాల్సి ఉంటుంది.మరోవైపు, ఆన్‌లైన్ ఫిర్యాదుల విభాగమైన 'జనవాణి'కి ప్రజల నుండి ప్రతి నెలా 50కి పైగా ఫిర్యాదులు అందుతున్నాయి. ముఖ్యంగా వ్యర్థాలను ఇష్టానుసారంగా పారబోయడం, చెత్తను దహనం చేయడం, పరిశ్రమల నుండి వెలువడే ఘాటైన వాసనలు వంటి సమస్యలపై పౌరులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఆయా పరిశ్రమలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి, ఆ నివేదికలను నేరుగా డాష్ బోర్డులో బహిరంగంగా ఉంచితే వ్యవస్థలో మరింత పారదర్శకత పెరుగుతుందని ప్రజల నుండి డిమాండ్లు వినిపిస్తున్నాయి

## రైల్వే స్టేషన్ సోలార్ పవర్ ఆదా...

హైదరాబాద్

ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. పర్యావరణహితంగా ఇక్కడ ఉత్పత్తి అవుతున్న సోలార్ పవర్‌ను స్టేషన్ పరిధిలోని వివిధ అవసరాలకు వినియోగిస్తున్నారు. ఎస్పీడీసీఎల్ సరఫరా చేసే సాధారణ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ యూనిట్ ధర సగానికి సగం తక్కువగా ఉండటంతో.. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ ఎలక్ట్రికల్ విభాగానికి సంవత్సరానికి లక్షల రూపాయల ప్రజాధనం ఆదా అవుతోంది. ఈ విభాగం కేంద్ర ప్రభుత్వ విద్యుత్ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ జాతీయ ఇంధన పొదుపు అవార్డును కూడా సొంతం చేసుకోవడం విశేషం.దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ స్టేషన్‌లో విద్యుత్ కొనుగోలు కోసం 2018లో ఢిల్లీకి చెందిన 'రెన్యూ పవర్ సిస్టమ్స్' సంస్థతో 25 ఏళ్ల పాటు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకుంది.

## తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై కొమురం భీం జిల్లా కలెక్టరేట్ లో ఉన్నత స్థాయి సమీక్ష

**భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలి భద్రతా అధికారులు శ్రీనివాసరావు ప్రభాకర్ రావు**



**మే 31,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 1న తెలంగాణ రాష్ట్ర చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యం లోభద్రతా ఏర్పాట్లపై ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి భద్రతా అధికారులు శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రావు సమీక్షించారు. ఆసిఫాబాద్ కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితికా పంత్, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా పాల్గొన్నారు.కెరమెరి మండలం కొలామ్, కొఠారిలో హెలిప్యాడ్ వద్ద అగ్నిమాపక వాహనాలు, కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద సభ స్థలంలో 2 ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని,అంబు లెన్సుల నిపుణులైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే.హరిత తెలిపారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేడు మంచిర్యాలలో (జూన్ 1న) ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 31, మే (ప్రజాజ్యోతి):** ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జూన్ 1 న " ప్రజావాణి" ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## రేవంత్ దిమ్మతిరిగే రాజకీయ వ్యూహం...

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ యవనికపై ఇప్పుడు రేవంత్ రెడ్డి సాహసం సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ప్రాంతీయ విభేదాల కుంపట్ల మధ్య, సీమాంధ్ర పాలకులపైన, ఆంధ్రా మూలాలపైన ఒక వర్గం విపరీతమైన ద్వేషాన్ని నూరిపోస్తున్న వేళ.. హైదరాబాద్ నడిబొడ్డున, అమీర్‌పేట చౌరస్తాలో తెలుగుజాతి గర్వించదగ్గ మహానాయకుడు నందమూరి తారకరామారావు విగ్రహం కొలువుదీరింది. రేవంత్ రెడ్డి విమర్శల తుపానులను లెక్కచేయకుండా, స్వపక్షంలోని సొంత గొంతుల అభ్యంతరాలను తొక్కుకుంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించి తనేంటో, తన దమ్ము ఏంటో మరోసారి నిరూపించుకున్నారు. ఇది కేవలం ఒక విగ్రహావిష్కరణ కాదు.. తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే రేవంత్ మార్క్ రాజకీయ చాణక్యం.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉంటూ, ఒకప్పటి ప్రత్యర్థి పార్టీ తెలుగుదేశం వ్యవస్థాపకుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం అంటే సామాన్యమైన విషయం కాదు. దీనిపై రాజకీయంగా ఎన్నో విమర్శలు, మరెన్నో అపోహలు సృష్టించే ప్రయత్నం జరిగింది. కానీ, రేవంత్ రెడ్డి